తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 185 బుధవారం 11 - 11 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని మర్చిపోవద్దు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- నూతన డీఎస్పీలతో సీఎం రేవంత్ రెడ్డి
- శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీల ముఖాముఖి కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు
- ఏ హోదాకు వెళ్లినా గతాన్ని మర్చిపోవద్దని సూచించారు
- నూతన డీఎస్పీలతో ముఖాముఖిలో సీఎం రేవంత్‌రెడ్డి



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 10 :

గతంలో గ్రూప్-1 నియామకాల ప్రక్రియ చాలా ఆలస్యంగా జరిగేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాటి ప్రభుత్వ నిర్ణయాలు, నిర్లక్ష్యం చాలా మందికి తీరని నష్టాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాను బాధ్యతలు చేపట్టాక పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేసి, నియామక ప్రక్రియ చేపట్టినట్లు గుర్తు చేశారు. గతంలో రాజకీయ పునరావాస కేంద్రంగా పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఉండేదని విమర్శించారు. అవగాహన లేనివారిని బోర్డులో నియమించి గత ప్రభుత్వం తప్పు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని - మిగతా 2 లో

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు



- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఉస్మానియా యూనివర్సిటీలో నాన్ టీచింగ్ ఉద్యోగుల మహాధర్నా
- సిబ్బంది ఆందోళనకు మద్దతు తెలిపిన కవిత
- వర్సిటీకి ఇస్తానన్న రూ.1,000 కోట్ల నిధులు ఎక్కడంటూ ప్రభుత్వాన్ని నిలదీసిన వైనం

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 10 :

హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ భవనం ఎదుట నాన్‌టీచింగ్ ఉద్యోగులు చేపట్టిన మహాధర్నాకు తెలంగాణ రక్షణ సేన - మిగతా 2 లో



రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్

- రాంచందర్ రావు తీవ్ర విమర్శలు
- సాయుధ దళాలను గౌరవించడంలో కాంగ్రెస్, రాహుల్ వరుసగా విఫలమ పుతున్నారన్న రాంచందర్ రావు
- నక్సల్స్ హింసను గానీ, పుల్వామా దాడిని గానీ ఖండించే ధైర్యం రాహుల్‌కు లేదని విమర్శ

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 10 :

ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ పర్యటనలో ప్రధానమంత్రి మోదీ చేసిన ప్రసంగంపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత - మిగతా 2 లో

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు


- మోదీ నాయకత్వంపై బీజేపీ వ్యాఖ్యలు
- మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందన్న బీజేపీ
- గత 12 ఏళ్లలో భారత్ ప్రతిష్ఠ పెరిగిందని వెల్లడి
- విదేశాంగ అంశాలపై జాగ్రత్తగా మాట్లాడాలన్న కాంగ్రెస్
- భారత్-ఉక్రెయిన్ సంబంధాల బలోపేతంపై జెలెన్‌స్కీ-మోదీ చర్చ
- శాంతియుత పరిష్కారానికి సహకరిస్తామని మోదీ హామీ



తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 10 :

ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలు, ఉద్రిక్తతలు నెలకొన్నప్పుడు అందరి దృష్టి భారత్‌పైనే ఉంటోందని బీజేపీ పేర్కొంది. ప్రధాని నరేంద్ర మోదీకి ప్రపంచ నేతల్లో విస్తృత ఆదరణ ఉందని తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్‌స్కీతో మోదీ ఫోన్‌లో మాట్లాడిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది.బీజేపీ ఎంపీ ప్రవీణ్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. గత 12 - మిగతా 2 లో

రాజీవ్ రాజకీయాల్లోకి రావొద్దని వేడుకున్నా



- రాహుల్ విషయంలో అడ్డుకోలేదు: సోనియా గాంధీ
- సోనియా 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం విడుదల
- చిన్నప్పటి నుంచే రాహుల్‌కు రాజకీయాలంటే ఆసక్తి అని వెల్లడి
- ముప్పని తెలిసినా రాజీవ్ రాజకీయాల్లో కొనసాగడని వ్యాఖ్య
- తండ్రి నిర్ణయాలను రాహుల్ గౌరవించేవాడని రాసిన సోనియా
- అమేథీతో రాహుల్, ప్రియాంకకు ప్రత్యేక అనుబంధం ఉందని వెల్లడి

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 10 :

భర్త రాజీవ్ గాంధీ రాజకీయాల్లోకి రావడాన్ని తాను తీవ్రంగా వ్యతిరేకించానని, ఆయన ఆ రంగంలోకి వెళ్లవద్దని వేడుకున్నానని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియా గాంధీ వెల్లడించారు. అయితే కుమారుడు రాహుల్ గాంధీ రాజకీయాల్లోకి - మిగతా 2 లో



చైనా వ్లాగర్లు భారత్‌పై తప్పుడు ప్రచారం

- విదేశాంగ శాఖ తీవ్ర ఖండన
- ఢాకాలోని పేద ప్రాంతాలను న్యూఢిల్లీగా చిత్రీకరిస్తున్న చైనా వ్లాగర్లు
- ఢాకా కేంద్రంగా లైవ్‌స్ట్రీమింగ్
- దుష్ప్రచారానికి పాల్పడుతున్న 150 మందికి పైగా చైనా పౌరులు
- చైనీయుల అసత్య ప్రచారాన్ని తీవ్రంగా ఖండించిన భారత విదేశాంగ శాఖ

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 10 :

బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలోని వెనుకబడిన ప్రాంతాలను న్యూఢిల్లీగా తప్పుగా చూపిస్తూ, భారతదేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా కొందరు - మిగతా 2 లో

సముద్ర గర్భంలోకి భారత్ సాహసయాత్ర

- 6,000 మీటర్ల లోతులో ఏముంది?
- సముద్రయాన్ ప్రాజెక్టులో భాగంగా 'మత్స్య-6000'
- జలాంతర్గామిని అభివృద్ధి చేస్తోన్న భారత్
- ముగ్గురు వ్యక్తులను 6 వేల మీటర్ల లోతుకు తీసుకెళ్లేలా
- దీని రూపకల్పన
- 600 బార్‌ల నీటి ఒత్తిడిని తట్టుకునేలా టైటానియంతో
- గోళాకార గది నిర్మాణం - మిగతా 2 లో

తుపాన్ల దెబ్బకు అన్నదాతకు అపార నష్టం



- రెండు తుపాన్లతో 4.61 లక్షల హెక్టార్లలో పంట నష్టం
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- అర్నబ్, మురసు తుపాన్ల ప్రభావంతో భారీగా పంట నష్టం
- 7.09 లక్షల మందికి పైగా రైతులపై ప్రభావం
- అర్నబ్ తుపానుతో రూ.2,392.84 కోట్ల వ్యవసాయ పంట నష్టం

తొలివార్త,అమరావతి, నవంబర్ 10 :

అర్నబ్, మురసు తుపాన్ల వల్ల దెబ్బతిన్న పంట నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.అర్నబ్, మురసు తుపాన్ల వల్ల దెబ్బతిన్న పంట నష్టాల నమోదును వేగవంతం చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. అర్హులైన ఒక్క రైతు కూడా మిగిలిపోకుండా ఎన్యుమరేషన్ పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రెండు తుపాన్ల ప్రభావంతో రాష్ట్రంలో మొత్తం 4,61,194 హెక్టార్లలో వ్యవసాయ పంటలు దెబ్బతిన్నాయని అధికారులు మంత్రికి వివరించారు.అర్నబ్ తుపానుతో 3,27,843 హెక్టార్లలో పంట నష్టం జరిగింది. 5,23,136 మంది రైతులపై ప్రభావం పడింది. ఈ తుపాను వల్ల వ్యవసాయ పంటలకు ఏకంగా రూ.2,392.84 కోట్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు వెల్లడించారు. మురసు తుపానుతో 1,33,351 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. 1,86,269 మంది రైతులపై ప్రభావం పడింది.రెండు తుపాన్లతో కలిపి 29,960 హెక్టార్లలో ఉద్యాన పంటలకు నష్టం వాటిల్లింది. అర్నబ్ తుపాను ఉద్యాన పంటల నష్టాల ఎన్యుమరేషన్ 99.24 శాతం పూర్తయింది. కానీ, మురసు తుపాను నష్టాల నమోదు - మిగతా 2 లో


భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర

- తిరుపతిలో డిక్సన్ టెక్నాలజీస్‌కు భూ కేటాయింపు
- కొత్త పారిశ్రామిక పాలసీలకు గ్రీన్ సిగ్నల్
- భారీ పెట్టుబడులకు గ్రీన్ సిగ్నల్, కొత్త పారిశ్రామిక విధానాలకు ఆమోదం
- కీలక పరిపాలనా నిర్ణయాల దిశగా కేబినెట్ సమావేశం
- ఈ భేటీలో 30కి పైగా అంశాలపై మంత్రివర్గం చర్చించింది
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ భేటీ



తొలివార్త,అమరావతి, నవంబర్ 10 :

రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వటంతో పాటు భారీ పెట్టుబడులు ఆకర్షణే ప్రధాన అజెండాగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఐటీ, ఏఐ, రోబోటిక్స్ రంగాల్లో కొత్త విధానాలకు ఆమోదం లభించింది. సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ విధానంలోనూ మార్పులకు పచ్చజెండా ఊపారు. విద్యుత్, గ్రీన్ ఎనర్జీ, పట్టణాభివృద్ధి, పోలీసు వ్యవస్థలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో 34 అజెండా అంశాలపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఐటీ, ఏఐ, రోబోటిక్స్, సెమీకండక్టర్ రంగాలకు సంబంధించి 3 కీలక విధాన నిర్ణయాలు తీసుకుంది.2026-31 ఏపీజీసీ-ఎక్స్‌ఆర్ విధానానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. 2026-2036 - మిగతా 2 లో



ఏపీ వైపు మరో అల్పపీడనం


- దక్షిణ కోస్తా, రాయలసీమకు వర్షసూచన
- ఈనెల 13న ఆగ్నేయ బంగాళా - ఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం
- దక్షిణ కోస్తా రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- తెలంగాణలో క్రమంగా పడిపోతున్న రాత్రి ఉష్ణోగ్రతలు

తొలివార్త,అమరావతి, నవంబర్ 10 :

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఈనెల 13న కొత్తగా అల్పపీడనం ఏర్పడే అవకాశముందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఇది ఏర్పడిన 24 గంటల్లోనే మరింత బలపడి తీవ్ర అల్పపీడనంగా, ఆపై వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని అధికారులు తెలిపారు. అనంతరం ఇది పశ్చిమ-వాయవ్య దిశగా కదులుతూ నవంబర్ 18 లేదా 19 నాటికి ఉత్తర తమిళనాడు తీరానికి చేరుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.ఈ - మిగతా 2 లో

సంపాదకీయం

వైజ్ఞానిక జగత్తులో మహామానవి



గ్రాము బంగారం 18 రూపాయలుగా ఉన్న 1903లో గ్రాము రేడియం లక్షా యాభై వేల డాలర్లు. అలాంటి రేడియంను కనుగొన్నందుకు 1903లో నోబెల్ బహుమతి అందుకున్నారు మేరీ క్యూరి. దానికి పేటెంట్ రిజిస్టర్ చేసుకోమని శ్రేయోభిలాషులు సలహా ఇస్తే "రేడియం కరుణ సాధనం.. అది మానవాళి అంతటికీ చెందుతుంది" అని ప్రకటించిన మహామానవి ఆమె. అప్పుడామె పేటెంట్ తీసుకొని ఉంటే సంపద విషయంలో నేడు బిల్‌గేట్స్, వారన్ బఫెట్, ఫోర్డ్, అంబానీ, అదానీలు ఆమె వారసుల ముందు అంగుష్ఠమాత్రులు అయ్యేవారు. గత శతాబ్ద కాలంలో క్యాన్సర్ వ్యాధి బారి నుంచి ఉపశమనం పొంది తమ జీవితకాలాల్ని పొడిగించుకున్న కోట్లాది మానవులు ఆమెకు ఋణపడ్డారు.మనిషి తెలివితేటల్ని (ఐ.క్యూ.) కొలిచేందుకు పరీక్ష ఉంటుంది. ఇది 100 కంటే ఎక్కువ ఉంటే ఆ వ్యక్తిని మేధావిగా భావిస్తారు. ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఐ.క్యూ 120. అలాంటిది మేరీ క్యూరి ఐ.క్యూ 200. ఇంత ఐ.క్యూ ఉన్నవాళ్లు ప్రపంచంలో ఇంతవరకు ఎవరూ లేరు. అంతేకాదు నోబెల్ బహుమతి పొందిన తొలి మహిళా శాస్త్రవేత్త మేరీ క్యూరి. 1903లో భౌతికశాస్త్రంలోనూ, 1912లో రసాయనశాస్త్రంలోనూ నోబెల్ పొందారు. రెండు నోబెల్స్ పొందిన ఏకైక స్త్రీ మాత్రమే కాదు, రెండు వేర్వేరు శాస్త్రాల్లో నోబెల్ పొందిన ఏకైక వైజ్ఞానికురాలు కూడా.పోలెండ్‌లోని వార్సా నగరంలో 1867 నవంబర్ 7న వ్లాదిస్లోవ్ స్కాడావస్కి, బ్రానిస్లోవా దంపతులకు మేరీ జన్మించారు. ఆమె అసలు పేరు మేర్సా స్కాడావస్కా. ముద్దుపేరు మాన్యా. తండ్రి, తాతలు ఉపాధ్యాయులు. కొన్నాళ్లకు తల్లి క్షయవ్యాధికి గురై చనిపోయింది. అప్పట్లో పోలిష్ విశ్వవిద్యాలయంలో మహిళలకు ప్రవేశం లేదు. మేరీ అక్క పారిస్ వెళ్లి వైద్య విద్యలో చేరగా, మాన్యా అనేక పనులు చేస్తూ కష్టపడ్డారు. చివరకు 1891లో ఆమె కూడా పారిస్ చేరి, ఫ్రెంచి భాషా సౌలభ్యం కోసం తన పేరును మేరీగా మార్చుకొని పారిస్ విశ్వవిద్యాలయంలో చేరారు. 1893లో భౌతికశాస్త్రం, 1894లో గణితశాస్త్రంలోనూ పట్టభద్రురాలయ్యారు. పరిశోధనల క్రమంలో పియరీ క్యూరీతో పరిచయమై అది ప్రేమగా మారి 1895లో పెళ్లికి దారితీసింది.భర్త పియరీ కూడా నోబెల్ బహుమతి పొందారు. వారి పెద్ద కూతురు ఇరిన్, ఆమె భర్త జోలియట్‌లకు 1935లో నోబెల్ బహుమతి లభించింది. మేరీ క్యూరి మరో కూతురు ఈవ్ భర్తకు 1965లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. మేరీ మనుమరాలు హెలెన్ లాంగ్‌విన్ పారిస్ విశ్వవిద్యాలయంలో అణు భౌతికశాస్త్రంలో ప్రొఫెసర్. మనుమడు ఇయర్ జోలియట్ ప్రముఖ జీవ రసాయన శాస్త్రవేత్త. ఇంతమంది శాస్త్రవేత్తలు ఒకే కుటుంబంలో ఉండటం అద్వితీయం. అపూర్వం. రేడియోస్కోపీ (రేడియో ధార్మిక దర్శిని) అనే కొత్త పదాన్ని మేరీ సృష్టించారు. అలాగే రేడియో ధార్మికత అనే పదాన్ని తొలిసారి ఆమే ఉపయోగించారు. ఆమె కనుగొన్న రేడియం... కేన్సర్ నయం చేయటానికి ఉపయోగించవచ్చని తర్వాత తెలిసింది. ఈ రేడియం థెరపీని కొన్ని దేశాల్లో క్యూరీ థెరపీ అని పిలుస్తారు.మేరీ లింగ వివక్షకు కూడా లోనయ్యారు. పియరీ తానే ఇవన్నీ కనుగొని భార్య పేరు పెట్టాడని ప్రచారం జరిగింది. ఫ్రెంచ్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌కి జరిగిన ఎన్నికల్లో ఇంతటి విద్వత్ కల్గిన విదుషీమణి కేవలం స్త్రీ అన్న కారణంతో ఒక్క ఓటు తేడాతో ఓడిపోయారు. రెండు శాస్త్రాలలో పోస్టుగ్రాడ్యుయేట్ అయినా... వార్సా, క్రాకో విశ్వవిద్యాలయాలు ఆమెకు పరిశోధన అవకాశాన్ని తిరస్కరించాయి. పారిస్ విశ్వవిద్యాలయంలో చేరే నాటికి అక్కడ 1,825 మంది విద్యార్థుల్లో 23 మంది మాత్రమే స్త్రీలు. అందులోనూ భౌతికశాస్త్రంలో మేరీ ఒక్కరే. ఆమె క్రిస్టియన్ కాదని యూదు జాతి స్త్రీ అని, ఫ్రెంచి దేశీయురాలు కాదని పత్రికలు సైతం ప్రచారం చేయటం విడ్డూరం. నిజానికి ఆమెకు మెట్టినిల్లు అయిన ఫ్రాన్స్‌కు ఆమె కారణంగా చాలా గౌరవం దక్కింది. మొదటి ప్రపంచ యుద్ధంలో ఆమె కనుగొన్న ఎక్స్ కిరణాలు వెదజల్లే రేడియో ధార్మిక మూలకాలతో గాయపడ్డ సైనికుల శరీరంలో బుల్లెట్లు ఎక్కడున్నాయో తెలుసుకొని యుద్ధంలో ఫ్రాన్సుకు సేవ చేశారు.యూరప్‌లో విజ్ఞానశాస్త్రాలలో డాక్టరేట్ పొందిన తొలి స్త్రీ కూడా ఈమె. పారిస్ విశ్వవిద్యాలయంలో తొలి మహిళా ఆచార్యురాలు కూడా మేరీనే. 'రేడియాలజీ ఇన్ వార్' అనే గ్రంథంలో పియరీ క్యూరీ జీవిత చరిత్రను ఆమె రాశారు. షికాగో విశ్వవిద్యాలయం ఆమెకు డాక్టరేట్ ప్రధానం చేసింది. అప్పటి అమెరికా అధ్యక్షుడు వారెన్ హార్డింగ్ ఆమెకు ఒక గ్రాము రేడియంను బహూకరించారు. ఆమె మొత్తం 483 పరిశోధనా పత్రాలు ప్రచురించారు. ఆమె 19 డిగ్రీలు, 19 బంగారు పతకాలు పొందారు.పరిశోధనల కారణంగా ఆమెకు టింటినిటస్ అనే వ్యాధి సోకింది. కళ్లకి నాలుగుసార్లు ఆపరేషన్ జరిగింది. లుకీమియా వచ్చింది. రేడియో ధార్మికత సోకటం వల్ల ఎముక మజ్జ దెబ్బతింది. చివరకు 1934 జూలై 4న క్యూరీ మరణించారు. ఆ మహాతల్లి తన జీవితాన్ని మానవాళి అభ్యున్నతి కోసమే సమర్పించి, పురుషుల కంటే స్త్రీలు అన్నింటా మిన్న అని ప్రపంచానికి చాటి చెప్పారు.

ప్రపంచ సంక్షోభాల్లో భారత్ వైపే చూపు

మొదటిపేజీ తరువాయి - ఏళ్లలో భారత ప్రతిష్ఠను మోదీ పెంచారని అన్నారు. ప్రపంచంలో ఏ సంక్షోభం తలెత్తినా, రెండు దేశాల మధ్య యుద్ధ పరిస్థితులు ఏర్పడినా అంతర్జాతీయ సమాజం భారత్ వైపు చూస్తోందని చెప్పారు. జెలెన్‌స్కీతో తాజా సంభాషణ దీనికి నిదర్శనమని పేర్కొన్నారు.అయితే ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ భిన్నంగా స్పందించారు. అంతర్జాతీయ రాజకీయాల్లో భారత్ ఉన్న స్థానం దృష్ట్యా ఇలాంటి అంశాలపై చాలా జాగ్రత్తగా మాట్లాడాలని సూచించారు.జెలెన్‌స్కీతో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన వివరాలను మోదీ 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. భారత్–ఉక్రెయిన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని ఇరువురు నేతలు నిర్ణయించినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న యుద్ధం, మానవతా సమస్యలు, శాంతి ప్రయత్నాలపై చర్చించినట్లు పేర్కొన్నారు. యుద్ధానికి శాంతియుత పరిష్కారం లభించేలా భారత్ అన్ని విధాలా సహకరిస్తుందని స్పష్టం చేశారు.మరోవైపు, అబుదాబిలో జరగనున్న శాంతి చర్చలకు ముందు తాజా పరిణామాలను మోదీకి వివరించినట్లు జెలెన్‌స్కీ తెలిపారు. చర్చల కోసం ఉక్రెయిన్ సిద్ధమవుతోందని చెప్పారు. ఉద్రిక్తతలు తగ్గించేందుకు రష్యా కూడా ముందుకు రావాలని కోరారు. యుద్ధాన్ని కొనసాగించడం కంటే ముగించడమే ముఖ్యమని మోదీ గతంలో రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు చెప్పారని గుర్తుచేశారు.

ఓయూ వీసీ ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారు

మొదటిపేజీ తరువాయి - అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంగళవారం మద్దతు తెలిపారు. కాంట్రాక్ట్ సిబ్బంది సర్వీసుల క్రమబద్ధీకరణతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యోగులు చేపట్టిన ఈ ఆందోళనలో ఆమె స్వయంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించిన కవిత... రాష్ట్ర ప్రభుత్వంపై, విశ్వవిద్యాలయ ఉపకులపతి (వీసీ)పై తీవ్ర విమర్శలు గుప్పించారు. విశ్వవిద్యాలయ పరిపాలన తీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ... ఉద్యోగులను ఓయూ వీసీ పట్టించుకోవడం లేదని, ఆయన ప్రభుత్వానికి గులాంగిరి చేస్తున్నారంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు.దాదాపు ఏడాదిన్నర కాలంగా ఉద్యోగులు నిరసనలు తెలుపుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం అన్యాయమని కవిత అన్నారు. సుమారు 35 ఏళ్లుగా ఉద్యోగులు వివిధ ప్రభుత్వాల హయాంలో దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. నాన్‌టీచింగ్ సిబ్బంది పోరాటానికి పర్మినెంట్ ఉద్యోగులు కూడా మద్దతు తెలపడాన్ని ఆమె ప్రశంసించారు. విశ్వవిద్యాలయానికి ఛాన్సలర్‌గా వ్యవహరిస్తున్న రాష్ట్ర గవర్నర్ వెంటనే ఈ అంశంలో జోక్యం చేసుకోవాలని, నాన్‌టీచింగ్ సిబ్బంది న్యాయమైన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేలా ఆదేశాలు ఇవ్వాలని కవిత డిమాండ్ చేశారు.ఉస్మానియా యూనివర్సిటీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇస్తానన్న రూ.వెయ్యి కోట్లు ఎక్కడ? అని ఆమె సూటిగా ప్రశ్నించారు. నిధులు మంజూరు చేస్తామని ప్రకటించి నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు ఎలాంటి పురోగతి లేదని తప్పుబట్టారు.

మోదీ బస్తర్ ప్రసంగంపై రాహుల్ వ్యాఖ్యలకు బీజేపీ కౌంటర్

మొదటిపేజీ తరువాయి - రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ సాయుధ దళాలు, పారామిలిటరీ బలగాలు, సైన్యాన్ని గౌరవించడంలో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ వరుసగా విఫలమవుతూనే ఉన్నారని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.బస్తర్ ప్రాంతంలో విధి నిర్వహణలో ఉన్న సీఆర్‌పీఎఫ్ జవాన్లతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ దీపావళి వేడుకలు జరుపుకుని వారిలో నైతిక స్థైర్యాన్ని నింపారని రాంచందర్ రావు పేర్కొన్నారు. అయితే గతంలో బస్తర్ ప్రాంతంలో సీఆర్‌పీఎఫ్ జవాన్లు అమరులైనప్పుడు ఆ ఘటనలను కాంగ్రెస్ పార్టీ ఏనాడూ ఖండించలేదని దుయ్యబట్టారు. బస్తర్‌లో నక్సలైట్ల హింసను గానీ, పుల్వామాలో జవాన్ల వీరమరణాన్ని గానీ, ఉగ్రవాద దాడులను గానీ ఖండించే ధైర్యం రాహుల్ గాంధీకి ఎన్నడూ లేదని, కనీసం బాధితులకు సానుభూతి కూడా తెలపలేదని ఆరోపించారు.ఇటీవల బస్తర్ పర్యటనలో మోదీ మాట్లాడుతూ... ఆయుధాలు పట్టిన నక్సలిజం అంతమవుతున్నప్పటికీ, వివిధ సంస్థల్లో చొరబడిన "మేధో నక్సల్స్" రూపంలో ఇంకా ముప్పు పొంచి ఉందని వ్యాఖ్యానించారు. దీనిపై రాహుల్ గాంధీ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ... విపక్షాలను ప్రధాని నక్సల్స్‌గా ముద్రవేస్తున్నారని ఆరోపిస్తూ, దేశద్రోహి ఎవరో చర్చించేందుకు రావాలని బహిరంగ సవాల్ విసిరారు. ఈ సవాల్‌పై రామచందర్ రావు స్పందిస్తూ... రాహుల్ గాంధీ వియత్నాం, రష్యా, అమెరికా వంటి దేశాలకు పారిపోకుండా, నేరుగా పార్లమెంట్‌కు వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా చర్చలో పాల్గొనాలని హితవు పలికారు.

భారీ పరిశ్రమలకు ఏపీ కేబినెట్ ఆమోదముద్ర

మొదటిపేజీ తరువాయి - రోబోటిక్స్, ఫిజికల్ ఏఐ విధానానికీ పచ్చజెండా ఊపింది. సెమీకండక్టర్, డిస్‌ప్లే ఫ్యాబ్ పాలసీ 4.0లో సవరణలకు ఆమోదముద్ర వేసింది. అనకాపల్లి జిల్లా రాంబిల్లిలో ఈ–ప్యాక్ డేటా సెంటర్ సొల్యూషన్స్ సంస్థకు అనుమతులు మంజూరు చేసింది. మాడ్యులర్ ఎక్విప్‌మెంట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయనుంది. ఈ ప్రాజెక్టు విలువ రూ.570.20 కోట్లు కాగా 2,565 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి. అదానీ క్లౌడ్ హబ్ ప్రాజెక్టు పురోగతిపై సమీక్ష నివేదికను కూడా పరిశీలించింది.తిరుపతి జిల్లా నాయుడుపేటలో కార్బన్ కాస్మో సంస్థకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.4,000.20 కోట్లతో ఎల్ఎఫ్‌పీ ప్రీకర్సర్, క్యాథోడ్ మెటీరియల్స్ తయారీ పరిశ్రమ ఏర్పాటు చేయనుంది. దీంతో 700 మందికి ఉపాధి లభించనుంది. తిరుపతిలో డిక్సన్ సంస్థకు కూడా అనుమతులు ఇచ్చింది. 700 కోట్ల రూపాయల పెట్టుబడితో ఏర్పాటు చేసే యూనిట్ ద్వారా 2,300 మందికి ఉద్యోగాలు రానున్నాయి. భీమిలిలో అమానం సంస్థ ఏర్పాటు చేయనున్న గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఏఐ డేటా సెంటర్‌కు కేబినెట్ ఆమోదం తెలిపింది. 512 మెగావాట్ల సామర్థ్యంతో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. మొత్తం పెట్టుబడి 31,387 కోట్ల రూపాయలు. 1000 మందికి ఉద్యోగాలు కల్పించనున్నారు. భోగాపురంలో రిలయన్స్ ఏఐ డేటా సెంటర్‌కు



భూముల బదలాయింపు ప్రతిపాదనకూ కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రావలి స్పిన్నర్స్ పరిశ్రమ విస్తరణకు మంత్రివర్గం అనుమతులు ఇచ్చింది. 236.92 కోట్ల రూపాయల పెట్టుబడితో చేపట్టే దీని ద్వారా 1,569 మందికి ఉపాధి లభించనుంది.రాథీ గ్రీన్ ఎనర్జీ, న్యూల్యాండ్ ల్యాబ్స్ సంస్థలకు ప్రోత్సాహకాలు మంజూరు చేసే ప్రతిపాదనలకూ ఆమోదం తెలిపింది. విజయవాడలో 15 మెగావాట్ల వ్యర్థాల నుంచి విద్యుత్ తయారీ ప్లాంటు ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రోజుకు 1,023 టన్నుల చెత్తను ఈ ప్లాంటులో ప్రాసెస్ చేయనున్నారు. ఇందుకు జెన్‌కోకు చెందిన 5.50 ఎకరాల భూమిని విజయవాడ నగరపాలక సంస్థకు ఉచితంగా బదలాయించనున్నారు. పలు సంస్థలకు భూ కేటాయింపులకు సంబంధించి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.మంగళగిరి పోలీసు ప్రధాన కార్యాలయంలో ప్రత్యేక ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ సేఫ్టీ డైరెక్టరేట్ ఏర్పాటు చేయనుంది. డీజీపీ పరిధిలో ఈ విభాగం పని చేస్తుంది. ఐజీ స్థాయి అధికారి డైరెక్టర్‌గా వ్యవహరించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో రెండు కొత్త పోస్టుల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రధాన సన్నిధి యాదవ, అదనపు సన్నిధి యాదవ పోస్టులను మంజూరు చేసింది. దేవాదాయ శాఖ శిల్ప విభాగంలో చీఫ్ స్థపతి పోస్టు ఏర్పాటుకూ పచ్చజెండా ఊపింది.చిన్న మాడ్యులర్ రియాక్టర్ల సాంకేతికత అందుబాటులోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అణు విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు రంగంలో ప్రైవేటు సంస్థల భాగస్వామ్యానికీ అనుమతించాలని కేబినెట్ నిర్ణయించింది. సెంబ్‌కార్ప్ సంస్థకు సంబంధించిన 48.73 కోట్ల రూపాయల వన్‌టైమ్ సెటిల్‌మెంట్ ప్రతిపాదనను షరతులతో క్రమబద్ధీకరించింది. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు కేబినెట్ అనుమతులు ఇచ్చింది. గ్రీన్‌కో సౌర విద్యుత్ ప్రాజెక్టుకు ప్రస్తుతం ఉన్న 500 మెగావాట్ల సామర్థ్యాన్ని 1,500 మెగావాట్లకు పెంచనున్నారు.

ఏపీ వైపు మరో అల్పపీడనం

మొదటిపేజీ తరువాయి - అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో వర్షాలు కురిసే సూచనలు కనిపిస్తున్నాయి. అయితే భారీ వర్షాల కంటే ఎక్కువగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు మాత్రమే నమోదయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉత్తర కోస్తాంధ్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ పరిసరాల్లో ఉపరితల ద్రోణి కొనసాగుతుండటంతో రాబోయే మూడు రోజుల పాటు రాష్ట్రంలో పొడి వాతావరణమే ఉంటుందని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది.ప్రస్తుత సమాచారం ప్రకారం ఈ అల్పపీడనం తుపానుగా మారే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయి. అయితే ఇటీవలే వచ్చిన అర్నబ్, మురసు తుపానుల ప్రభావంతో రాష్ట్రంలో పంటలు, రహదారులు, విద్యుత్ స్తంభాలకు భారీ నష్టం వాటిల్లిన నేపథ్యంలో అధికారులు తాజా పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నారు. రానున్న రోజుల్లో బంగాళాఖాతంలో మరిన్ని తుపానులు లేదా తీవ్ర అల్పపీడనాలు ఏర్పడే పరిస్థితులు లేకపోలేదని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు.తాజా అల్పపీడన పరిణామాలతో అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలో వాతావరణం అలజడిగా మారనుంది. సముద్రంలో అలల ఉద్ధృతి పెరగడంతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో నవంబర్ 14, 15 తేదీల్లో మత్స్యకారులు ఎవరూ సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని విపత్తు నిర్వహణ అధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.మరోవైపు తెలంగాణ రాష్ట్రంలో చలి తీవ్రత క్రమంగా పెరుగుతోంది. సోమవారం రాత్రి రాష్ట్రంలోని దాదాపు 16 జిల్లాల్లో రాత్రి ఉష్ణోగ్రతలు 14.7 డిగ్రీల నుంచి 15 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయాయి. అత్యల్పంగా ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండలో 14.7 డిగ్రీల రాత్రి ఉష్ణోగ్రత నమోదైంది. రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.ఈ అల్పపీడనం ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నందున, దాని గమనం మరియు తీవ్రతలో మార్పులు జరిగే అవకాశం ఉంది. పరిస్థితిని బట్టి వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు తాజా బులెటిన్ల ద్వారా స్పష్టత ఇవ్వనుంది.

తుపాన్ల దెబ్బకు అన్నదాతకు అపార నష్టం

మొదటిపేజీ తరువాయి - మాత్రం 32.77 శాతమే పూర్తయిందని అధికారులు తెలిపారు. దీనిపై మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు.మురసు నష్టాల నమోదును వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది కొరత ఉంటే వెంటనే భర్తీ చేసి, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని సూచించారు. నష్టాల నమోదు పూర్తయిన వెంటనే పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇచ్చారు.ం

రాజీవ్ రాజకీయాల్లోకి రావొద్దని వేడుకున్నా

మొదటిపేజీ తరువాయి -
రావాలనుకున్నప్పుడు మాత్రం తాను అడ్డుకోలేదని తెలిపారు. తన జీవిత ప్రయాణాన్ని వివరిస్తూ రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంలో ఈ విషయాలను ప్రస్తావించారు. ఈ పుస్తకం మంగళవారం ప్రపంచవ్యాప్తంగా విడుదలైంది.రాహుల్‌కు చిన్నప్పటి నుంచే రాజకీయాలపై ఆసక్తి ఉండేదని సోనియా గుర్తుచేసుకున్నారు. ముప్పు ఉందని తెలిసినా రాజీవ్ ధైర్యంగా రాజకీయాల్లో కొనసాగిన తీరును రాహుల్ గౌరవించేవారని తెలిపారు. రాజీవ్ రాజకీయాల్లోకి వెళ్లవద్దని దశాబ్దాల క్రితమే తాను వేడుకున్నానని, ఆ నిర్ణయం వల్ల కుటుంబం కూడా ప్రమాదకరమైన పరిస్థితుల్లోకి వెళ్లాల్సి వస్తుందని ఆందోళన చెందానని పుస్తకంలో రాశారు. తండ్రి రాజకీయాల్లో కొనసాగడంపై రాహుల్ విభేదించిన సందర్భాలు కూడా ఉన్నాయన్నారు. అయినప్పటికీ రాజీవ్ విలువలు, ధైర్యం పట్ల ఆయనకు ఎంతో గౌరవం ఉండేదని పేర్కొన్నారు.ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ నియోజకవర్గంతో రాహుల్, ప్రియాంక గాంధీ వాద్రాలకు విడదీయలేని అనుబంధం ఉందని సోనియా తెలిపారు. రాహుల్‌ను చిన్నతనంలోనే రాజీవ్ పలుమార్లు అమేథీకి తీసుకెళ్లారని, గ్రామీణ ప్రాంతాల వాస్తవ పరిస్థితులను దగ్గరగా పరిచయం చేసేందుకు కూడా ప్రయత్నించారని గుర్తుచేసుకున్నారు. ప్రియాంక కూడా కుటుంబం పోటీ చేసిన ప్రతి ఎన్నికలో అమేథీలోనే ఉండి పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు దగ్గరయ్యారని చెప్పారు.అయితే ఆ సమయంలో ప్రియాంక ప్రధానంగా తన పిల్లల పెంపకం, బౌద్ధ అధ్యయనాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ డిప్లొమా పూర్తి చేయడంపై దృష్టి పెట్టారని సోనియా వివరించారు. రాహుల్ విదేశాల నుంచి భారత్‌కు వచ్చినప్పుడల్లా తాను లేదా ప్రియాంకతో కలిసి అమేథీకి వెళ్లేవారని తెలిపారు. ఆ పర్యటనల సమయంలోనే అక్కడి ప్రజలతో మరింతగా మమేకమై, వారి తరఫున పనిచేయాలనే ఆసక్తి రాహుల్‌లో పెరిగిందని పేర్కొన్నారు.కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయంలో రాహుల్ ఎంఫిల్ కోసం డెవలప్‌మెంట్ స్టడీస్ ఎంచుకున్నారని సోనియా తెలిపారు. విదేశాల్లో ఉద్యోగం చేస్తున్న సమయంలోనూ భారత్‌లో రాజకీయ పరిణామాలను నిశితంగా గమనించేవారని చెప్పారు. రాహుల్ క్రియాశీల రాజకీయాల్లోకి రావాలని పార్టీ నేతలు బలంగా కోరారని, ఆ నిర్ణయం తీసుకుంటే ఆయన జీవన విధానం పూర్తిగా మారిపోతుందని వివరించారు. ప్రజా జీవితంలోకి వచ్చాక ప్రతి అడుగునా పరిశీలన, విమర్శలు ఎదుర్కోవాల్సి ఉంటుందని రాహుల్‌కు తెలుసన్నారు. తనతో, ప్రియాంకతో చర్చించిన తర్వాత, చాలాసేపు ఆలోచించి ఆయన రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నారని సోనియా వెల్లడించారు.2004 మార్చిలో అమేథీ నుంచి పోటీ చేస్తానని రాహుల్ ప్రకటించారు. సోనియా గాంధీ పక్కనే ఉన్న రాయ్‌బరేలీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగారు. తొలి ఎన్నికలోనే రాహుల్ భారీ మెజార్టీతో గెలిచారని సోనియా పేర్కొన్నారు. అనంతరం తన బాధ్యతలను ఉత్సాహంగా స్వీకరించి, రాజీవ్ గాంధీ తరహాలో గ్రామీణ అమేథీలో పరిశ్రమలు, వ్యాపార సంస్థల ఏర్పాటుకు కృషి చేశారని తెలిపారు.

భారత్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్న చైనా వ్లాగర్లు


మొదటిపేజీ తరువాయి - చైనా వ్లాగర్లు సాగిస్తున్న దుష్ప్రచారాన్ని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. భౌగోళిక ప్రాంతాలను కావాలని వక్రీకరిస్తూ ఇటువంటి తప్పుడు కథనాలు ప్రచారం చేయడం వల్ల, ఆ పనులకు పాల్పడేవారికి మరియు వారి వెనుక ఉన్న శక్తుల విశ్వసనీయతకే భంగం కలుగుతుందని కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది.న్యూఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ ఈ వ్యవహారంపై స్పందించారు. ఈ విషయంపై మీడియాలో వచ్చిన కథనాలను తాము పరిశీలించామని తెలిపారు. "ఏ దేశంపైనైనా ఇలాంటి వక్రీకరించిన చిత్రాన్ని చూపించే ప్రయత్నాలు చేయడం దురదృష్టకరం. ఢాకాను ఢిల్లీగా చూపించేందుకు విదేశీ శక్తులను వినియోగించడం, తప్పుడు ప్రచారాలు చేయడం వల్ల ఈ పనులను చేసేవారి, వీటి వెనుక ఉన్నవారి విశ్వసనీయత మాత్రమే దెబ్బతింటుంది. ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై సంబంధిత అధికార యంత్రాంగం కఠిన చర్యలు తీసుకోవాలని మేము కోరుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.బంగ్లాదేశ్‌లోని ఢాకా నగరంలో ఆర్థికంగా వెనుకబడిన ప్రాంతాల నుంచి దాదాపు 150 మందికి పైగా చైనా పౌరులు వీడియోలు రికార్డ్ చేస్తూ, సోషల్ మీడియాలో లైవ్‌స్ట్రీమింగ్ నిర్వహిస్తున్నట్లు పలు నివేదికలు వెల్లడించాయి. ఆ ప్రాంతాలను న్యూఢిల్లీలోని భాగాలుగా పేర్కొంటూ, భారతీయుల జీవన ప్రమాణాలు, పారిశుధ్యం, ఆహారపు అలవాట్లు, పేదరికంపై వారు తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తున్నారు. అంతర్జాతీయ వీక్షకులలో భారత్‌పై ప్రతికూల భావనను కలిగించే ఉద్దేశంతోనే ఈ తరహా భౌగోళిక వక్రీకరణలకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.ఢాకాలోని టేక్‌పారా, ఉత్తర వంటి ప్రాంతాలలో గత కొన్ని నెలలుగా ఈ కార్యకలాపాలు సాగుతున్నాయి. వ్లాగర్లు ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు అక్కడే ఉంటూ లైవ్‌స్ట్రీమింగ్ చేస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రముఖ దినపత్రిక 'ప్రథమ్ ఆలో' కథనం ప్రకారం... చైనాలోని సిచువాన్ ప్రావిన్స్‌కు చెందిన 'మియాన్‌మియాన్' అనే మహిళ నవంబర్ 1న ఉత్తర సెక్టార్ 12లోని ఒక కాలువ పక్కన నిలబడి లైవ్‌స్ట్రీమింగ్ చేసింది. ఆ ప్రాంతాన్ని న్యూఢిల్లీగా తన వీక్షకులకు పరిచయం చేస్తూ... "ఇది న్యూఢిల్లీ. ఇక్కడి ఇళ్లు చాలా మురికిగా ఉంటాయి. రేకుల ఇళ్లలో కనీసం ఫ్యాన్ కూడా ఉండదు. ఈ ప్రాంతం అభివృద్ధికి దూరంగా, అపరిశుభ్రంగా ఉంది. ఇక్కడ శాంతిభద్రతల పరిస్థితి కూడా అధ్వానంగా ఉంది" అని తప్పుడు ప్రచారం చేసింది.మరో ఘటనలో, టేక్‌పారా ప్రాంతంలోని టీ దుకాణాల వద్ద ఓ చైనీయుడు లైవ్‌స్ట్రీమింగ్ చేస్తూ స్థానికుల జీవనశైలిపై అసభ్యకర వ్యాఖ్యలు చేశాడు. "చూడండి, వీరు టీ తాగుతున్నారు. ఇది ఎలాంటి టీయో తెలుసా ఇది ఆవు మూత్రంతో చేసిన టీ. వీరు ఆవు మూత్రం టీ తాగుతారు" అంటూ వ్యాఖ్యానించినట్లు 'ప్రథమ్ ఆలో' తన కథనంలో పేర్కొంది.ఇలాంటి ఘటనలు మే 2026 నుంచి నిరంతరం వెలుగుచూస్తున్నాయని, ఇది కేవలం మురికివాడలను చిత్రీకరించడం మాత్రమే కాకుండా, మరొక దేశంలోని ప్రాంతాలను భారత్‌గా చూపిస్తూ భారతీయుల పట్ల అంతర్జాతీయంగా తప్పుడు అభిప్రాయాన్ని కలిగించేందుకు చేస్తున్న ఒక ప్రణాళికాబద్ధమైన కుట్రగా అర్థమవుతోందని పరిశీలకులు భావిస్తున్నారు. సోషల్ మీడియాలో వాస్తవాలు వెలుగుచూసేలోపే ఇలాంటి సంచలనాత్మక వీడియోలు వేగంగా వ్యాపిస్తుండటంపై ఆందోళన వ్యక్తం చేసిన కేంద్రం, తక్షణమే ఈ దుష్ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని స్పష్టం చేసింది.

ఏ హోదాకు వెళ్లినా మీ గతాన్ని మర్చిపోవద్దు

మొదటిపేజీ తరువాయి - మరిచిపోవద్దని నూతన డీఎస్పీలను ఉద్దేశించి సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శిక్షణ పూర్తి చేసుకున్న డీఎస్పీలతో ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. డీజీపీ సీవీ ఆనంద్, హోంశాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, భద్రత సలహాదారు శివధర్ రెడ్డి సహా పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.మనం వచ్చిన నేపథ్యం మరిచిపోతే మన హోదాకు న్యాయం చేయలేమని సీఎం అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును రాబోయే 30 ఏళ్లు ఎలా నడిపించాలో నూతన డీఎస్పీల చేతుల్లోనే ఉందన్నారు. అధికారుల నిర్ణయాలే ప్రభుత్వ పనితీరుకు గీటురాయిగా మారతాయని వ్యాఖ్యానించారు. పది మంది డీఎస్పీలు అరాచకంగా వ్యవహరించినా రాష్ట్రంలో సరైన పరిపాలన లేదనే ఆరోపణలు వస్తాయన్నారు. శాంతిభద్రతలు క్షీణించి అవినీతి పెరిగిందనే ఆరోపణలు కూడా రావొచ్చన్నారు. పోలీసులు సరిగా విధులు నిర్వర్తిస్తే ప్రభుత్వ ప్రతిష్ఠ పెరుగుతుందన్నారు.అధికారుల నుంచి ప్రభుత్వం కోట్లు ఆశించట్లేదని, ఎన్నికల్లో రిగ్గింగ్ చేయాలని ఆదేశాలు కూడా ఇవ్వడం లేదన్నారు. బాధ్యత గుర్తించి నిజాయితీగా విధులు నిర్వర్తించాలని మాత్రమే ప్రభుత్వం కోరుకుంటుందని తెలిపారు. సర్వం ఒడ్డి శాంతిభద్రతలు కాపాడి, పోలీసుల గౌరవాన్ని సీనియర్లు పెంచారన్న సీఎం, పోలీసు శాఖ విశ్వాసమైన విభాగంగా కొనసాగించాల్సిన బాధ్యత మీపై ఉందని అన్నారు.ప్రభుత్వ ఉద్యోగ నియామకాల ప్రక్రియలో గతంలో ఉద్దేశపూర్వకంగా, అవగాహన రాహిత్యంతో తప్పులు చేశారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. యూపీఎస్సీ తరహాలో తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను తీర్చిదిద్దాలని నిర్ణయం తీసుకొని అనుభవం, చిత్తశుద్ధి గల వ్యక్తులను బోర్డులో నియమించినట్లు తెలిపారు. 563 గ్రూప్–1 పోస్టులకు నోటిఫికేషన్ ఇస్తే 562 మంది చేరినట్లు ఆయన పేర్కొన్నారు. ఇంత పెద్దస్థాయిలో గ్రూప్–1 పోస్టులు ఎప్పుడు ఇవ్వలేదని, తమ ప్రభుత్వ పారదర్శక నిర్ణయాల వల్లే మీకు అవకాశాలు వచ్చాయని చెప్పారు. 2011 నుంచి 2025 వరకు గ్రూప్ -1 నియామకాల ప్రక్రియ జరిగిందని గతంలో నోటిఫికేషన్, ప్రవేశ పరీక్షల విషయంలో గందరగోళం జరిగినట్లు గుర్తుచేశారు.కొంతమంది పనిగట్టుకొని తెలంగాణలో గ్రూప్–1 నియామకాల పట్ల ఆరోపణలు చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆక్షేపించారు. నియామకాల విషయంలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఈ ఆరోపణలు రాజకీయంగా తమకేం కొత్త కాదని, తెలంగాణను వికాసం వైపు నడిపించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. గ్రూప్–1 నియామకాల వివాదంపై సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడితే ఉద్యోగాలు వచ్చాయని తెలిపారు.

సముద్ర గర్భంలోకి భారత్ సాహసయాత్ర

మొదటిపేజీ తరువాయి - సముద్రం ఒడ్డున నిలబడి చూస్తే కనిపించేది అలల హోరు మాత్రమే. కానీ ఆ నీలి నీటి పొరల కింద వేల మీటర్ల లోతులో ఓ అద్భుత ప్రపంచం దాగి ఉంది. అక్కడ వెలుతురు ఉండదు.. మనిషి ఊహించలేనంత ఒత్తిడి ఉంటుంది. అయినా ఆ చీకటి అగాధంలోనూ జీవులు మనుగడ సాగిస్తున్నాయి. అలాంటి అంతుచిక్కని సముద్ర గర్భంలోకి మనుషులను పంపేందుకు భారత్ ఓ సాహసోపేత ప్రయోగానికి సిద్ధమవుతోంది. అదే 'మత్స్య–6000'. చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (ఎన్ఐఓటీ) ఈ జలాంతర్గామిని అభివృద్ధి చేస్తోంది. కేంద్ర భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సాగుతున్న సముద్రయాన్ ప్రాజెక్టులో ఇది కీలక భాగం. 6,000 మీటర్ల లోతు వరకు ముగ్గురు వ్యక్తులను తీసుకెళ్లేలా దీన్ని రూపొందిస్తున్నారు. ప్రయాణికుల కోసం 2.26 మీటర్ల వ్యాసంతో, 80 మిల్లీమీటర్ల మందంతో టైటానియం మిశ్రమ లోహంతో గోళాకార గదిని తయారు చేస్తున్నారు. సముద్ర గర్భంలో దాదాపు 600 బార్‌ల ఒత్తిడిని తట్టుకునేలా దీన్ని నిర్మిస్తున్నారు. ఈ కీలక గది అభివృద్ధిలో ఇస్రో కూడా భాగస్వామిగా ఉంది.లోతైన సముద్రంలో ప్రయాణం అంటే కేవలం జలాంతర్గామిని కిందికి పంపడం మాత్రమే కాదు. లోపల ఉన్నవారికి నిరంతరం ఆక్సిజన్ అందించడం, బయట పరిస్థితులతో సమాచార సంబంధాలు కొనసాగించడం, దిశను గుర్తించడం, విద్యుత్ సరఫరా చేయడం వంటి అంశాలు అత్యంత కీలకం. అందుకే మత్స్య–6000లో జీవనాధార వ్యవస్థలు, నీటి అడుగున సమాచార వ్యవస్థ, నావిగేషన్, బ్యాటరీలు, అత్యవసర పరిస్థితుల్లో బయటపడే సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నారు. సాధారణంగా 12 గంటలపాటు పనిచేసేలా దీన్ని రూపొందించగా.. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు ప్రాణాలను కాపాడేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. తమిళనాడులోని కట్టుపల్లి వద్ద నవంబర్ 6న మానవ రహిత పరీక్షలు నిర్వహించారు. 2028 నాటికి తొలి మానవ సహిత లోతైన సముద్ర యాత్ర చేపట్టాలన్నది భారత్ లక్ష్యం.మత్స్య–6000 ప్రయాణం శాస్త్రవేత్తలకు సముద్ర గర్భాన్ని దగ్గరగా అధ్యయనం చేసే అవకాశం కల్పించనుంది. అక్కడ సూర్యరశ్మి లేకపోయినా కాంతిని వెలువరించే జీవులు ఉన్నాయి. సముద్రం అడుగున వేడి నీటిని విడుదల చేసే హైడ్రోథర్మల్ వెంట్ల సమీపంలో సూక్ష్మజీవులు నివసిస్తాయి. ఇవి సూర్యరశ్మిపై కాకుండా రసాయన చర్యల ద్వారా లభించే శక్తితో జీవిస్తాయి.



కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం శ్రీనివాస్ తండ్రిని పరామర్శించిన

కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు కోనేరు (చిన్ని) సత్యనారాయణ



భద్రాద్రి జిల్లా నవంబర్ 10(తొలి వార్త) కొత్తగూడెం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పూనెం శ్రీనివాస్ తండ్రి ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి కుడికాలికీ శస్త్రచికిత్స చేయించుకున్నారు ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ (చిన్ని),నేరుగా వారి నివాసానికి వెళ్లి పూణెం లక్ష్మీనర్సయ్యని కలిసి పరామర్శించారు.ఈ సందర్భంగా లక్ష్మీనర్సయ్య ఆరోగ్య పరిస్థితిని, అందుతున్న వైద్య సేవలను, యోగక్షేమాలను ఆరా తీశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి ఏర్పడినా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి కుటుంబానికి పూర్తి భరోసా కల్పించారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ లక్ష్మీదేవిపల్లి సర్పంచ్ తాటి.అనిత, ఉప సర్పంచ్ పాంచనపరపు మహేష్, ఐకి.సత్యనారాయణ, తాండ్ర.కృష్ణఅర్జునరావు, తాటి.తిరుమలేశ్, తేజవత్. భవసింగ్ తదితరులు పాల్గొన్నారు.

వీబీ - జీ రామ్ జీ పథకం పనులను ప్రారంభించిన

సర్పంచ్ మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్



భద్రాద్రి జిల్లా నవంబర్ 10(తొలి వార్త) మణుగూరు మండలం, సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో వికసిత్ భారత్ గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధికి హామీ మిషన్ (వీబీ – జీ రామ్ జీ) పథకం కింద ఉపాధి పనులను ప్రారంభించిన.. సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఎలి నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలను అడుగుంటే ప్రమాదం ఉన్నందున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీబీ జీ రామ్ జీ పథకం ద్వారా సుమారు 3, రూపాయలతో ఫారం పాండ్ మరియు లక్ష రూపాయలతో డ్రైన్ అండ్ సోక్ పిట్ పనులకు భూమి పూజ,చేసి,ప్రారంభించడమైనదని అన్నారు. సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలకు భూగర్భ జలాలను పెంచుకోవడానికి ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు అలాగే వ్యవసాయ పొలాలలో పారం పాండ్ల ను నిర్మించుకోవాలని విజ్ఞప్తి చేశారు అలాగే పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకానికి పనులను ఏర్పాటు చేయడమైనదని జాబ్ కార్డు ఉన్నవారు పనులను సద్వినియోగం చేసుకోవాలని జాబ్ కార్డ్ లేని వారు పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్ కుమార్, ఏపీవో సందీప్, టి సి దశరథం అలాగే పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండలో జరిగే అఖిల భారత రైతు

సంఘం బహిరంగ సభకు వేలాదిగా తరలిరండి.

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మద్దినేని రమేష్.




కొనిజర్ల నవంబర్ 10 తొలి వార్త. కొనిజర్ల మండల కేంద్రంలో సంక్రాంతి రామచంద్రయ్య భవన్లో సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశం బోయినపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మద్దినేని రమేష్ హాజరై మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో రైతంగ పరిస్థితులు దుర్భారంగా ఉన్నాయని, రైతులకు గిట్టుబాటు ధర లేక అదృష్ట అనావృష్టి వల్ల పంటల పండగ పండిన పంటల దెబ్బతిని రైతులు కోలుకోని పరిస్థితిలో ఉన్నారని రైతులను ఆదుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయని అన్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల ఆత్మహత్యలు జరిగే అవకాశం ఉన్నందున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని దెబ్బతిన్న పంటలకు నష్టపోయారు అందించాలని అన్నారు. దేశవ్యాప్తంగా రైతుల సమస్యలపై చర్చించేందుకు నల్లగొండ జిల్లా కేంద్రంలో 15వ తేదీ నుండి 18 వ తేదీ వరకు అఖిలభారత రైతు సంఘం జాతీయ మహాసభలో దొరుకుతాయని దీనికి దేశం లోని వివిధ రాష్ట్రాల నుంచి చాలామంది రైతు ప్రతినిధులు పాల్గొంటారని భవిష్యత్ కార్యాచరణ పై ఈ మహాసభలో తీర్మానాలు చేస్తారని అవసరమైతే రైతంగ సమస్యల పరిష్కారం కొరకు ఉద్యమాలు చేస్తామని అన్నారు. కావున జిల్లాలో ఉన్న రైతన్న అంతా వేలాదిగా మొదటి రోజు నల్లగొండలో జరిగే భారీ బహిరంగ సభకు తరలిరావాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ నాయకులు తాళ్లపల్లి కృష్ణ పార్టీ మండల కార్యదర్శి చెరుకుపల్లి కుటుంబరావు పార్టీ సీనియర్ నాయకులు కొప్పులు కృష్ణయ్య తాతా పద్మ తాతా వెంకయ్య గద్దలగూడెం మాజీ సర్పంచ్ పుల్లూరు వెంకటేశ్వర్లు బొడ్డుపల్లి వీరభద్రం బుర్రి గోపయ్య మహబూబ్ అలీ అన్నారపు వెంకటేశ్వర్లు చెరుకుమల్లి పురుషోత్తం తాతయ్య షేక్ అష్టల్ భాస్కర్ నామ వెంకటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


ఐఎంఏ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బలరాంకు ఘన సన్మానం



భువనగిరి, నవంబర్ 10 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) అధ్యక్షుడిగా 2026--27 సంవత్సరానికి ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ ఈడెల్లి బలరాంను సామాజిక కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. సందర్భంగా మంగళవారం భువనగిరిలో సామాజిక కార్యకర్తలు డాక్టర్ ఈడెల్లి బలరాంను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే అనురాధ నర్సింగ్ హోం వైద్యురాలు డాక్టర్ అనురాధను కూడా శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఐఎంఏ జిల్లా అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన డాక్టర్ బలరాం వైద్య రంగంలో మరిన్ని సేవలు అందిస్తూ, ప్రజారోగ్య పరిరక్షణకు కృషి చేయాలని ఆకాంక్షించారు. వైద్యులు సమాజానికి అందిస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చిలుకమారి గణేష్ మాదిగ, దళిత నాయకులు పెరుమాళ్ల స్వామి, సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్, సీనియర్ జర్నలిస్టు పాక జహంగీర్ యాదవ్, దళిత నాయకులు సురుపంగ సుభాష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

అశ్వారావుపేటలో పోలీసుల కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్





భద్రాద్రి జిల్లా నవంబర్ 10(తొలి వార్త) అశ్వారావుపేట మండల పరిధిలో పాకాలగూడెం గ్రామంలో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రామ్ నిర్వహించారు గ్రామంలో గల 84 ఇండ్లలో తనిఖీలు నిర్వహించి (62) ద్విచక్ర వాహనాలు, (3) ఆటోలు, (4) ట్రాక్టర్లు తనిఖీ నిర్వహించి. సరైన రిజిస్ట్రేషన్ ధ్రువ పత్రాలు లేని (5) ద్విచక్ర వాహనాలను స్వాధీన పరుచుకున్నారు. యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, ప్రజలు సైబర్ క్రైమ్ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ లో వాహనాలు నడప రాదని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పిఓసిఎస్ఓ, చట్టాలపై అవగాహన కలిగించారు. పాల్వంచ డి.ఎస్.పి సతీష్ కుమార్ ఆదేశాలతో, ఈ కార్య క్రమంలో అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ . నాగరాజు రెడ్డి , అశ్వారావుపేట ఎస్ హెచ్ ఓ సాయి కిషోర్ రెడ్డి అశ్వారావుపేట అదనపు ఎస్సై దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

కుల ధ్రువీకరణ మౌలిక వసతులు కల్పించాలని రాష్ట్ర ప్రజా భవన్ ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన

సర్పంచ్ పోడియం పవన్ కుమార్ ఎన్జీవో శ్రీనివాస్ జాతీయ కార్యదర్శి శంకర్





భద్రాద్రి జిల్లా నవంబర్ 10(తొలి వార్త) అశ్వాపురం మండలంలోని మనుబోతులపాడు పరిధిలోని 10 ఆదివాసి గ్రామాలలోని ఆదివాసీ లకు కుల ఆదాయ జనన మరణ తదితర ధ్రువీకరణ పత్రాలను అందజేయాలని, త్రాగునీరు రోడ్లు విద్యుత్ తదితర కనీస మౌలిక సదుపాయాలను కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రజావాణిలో వినతి పత్రం అందించిన అశ్వాపురం మండలం లో పలు గ్రామాల ప్రజలు.అనంతరం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి కమిషనర్ దివ్య దేవరాజన్ కలిసి వినతి పత్రం సమర్పించి ఆదివాసీల సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.మంగళవారం నాడు హైదరాబాద్ ప్రజా భవన్ లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రజావాణిలో పలు ఆదివాసి గిరిజన గ్రామాల ప్రజలు మనబోతులపాడు సర్పంచ్ పవన్ కుమార్, ఎన్ జీవో శ్రీనివాస్, దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి శంకర్ ఆధ్వర్యంలో,ఎస్టీ కోయ కుల ధ్రువీకరణలు (సర్టిఫికెట్ లు) కల్పన,కనీస మౌలిక వసతుల కోసం నాలుగు దశాబ్దాలుగా ఆయా శాఖలా కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేసి విన్నవించి వేడుకున్నప్పటికీ ఫలితం శూన్యం,ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తమరికి విన్నవించ నైనది.ఇదే ప్రాంతంలో పుట్టి స్థిర నివాసం ఉంటున్న ఆదివాసి కోయ చిన్నారులు చదువుకి దూరం అవటానికి గల ముఖ్య కారణాలూ ఆధార్,కుల,ఆదాయ, నివాస ,జనన, మరణనిర్ధారణ ధ్రువీకరణలు లేకపోవడంతో చదువులకు ప్రభుత్వ రాయితీలకు అనర్హులమైన సంఘటనలు విషయం గురించి.మా ఆదివాసి గిరిజన కోయ గ్రామాలకు,ఎటువంటి, రోడ్డు, విద్యుత్, నీరు, పాఠశాల మౌళిక వసతులు 40సం,లు,, గడిసిన నేటి వరకు కూడా కల్పించకపోవడం బాధాకరం భూమి మీదనే కొత్తూరు, కళ్యాణపురం, అమ్మగారిపల్లి, వెంకటాపురం పంచాయతీల పరిధిలోని వేములూరు, గుల్లమడుగు, భీమవరం, మామిళ్లవాయి, పాలవాగు, మల్లెలమడుగు ఎస్టీ కాలనీ, కుమ్మరిగూడెం, రాంనగర్, రైనిపేట,,ఎస్టీ కాలనీల్లోనూ మొదలగు కోయ గిరిజన గ్రామాలల్లో కనీస మౌళిక సదుపాయాలు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా గ్రామాలు పైన తెలుపనైనది.తమరు మాపైన దయవుంచి తెలంగాణ భూభాగంలో భూమి పై జీవనం సాగిస్తున్న మా బ్రతుకులకు భృతి కల్పించి మీరే ఆదుకోవాలని దుఃఖంతో ఆవేదనతో ఇంత దూరం తమరు వద్దకు రావడానికి తమరైన మాకు న్యాయం చేస్తారని గంపేడు ఆశతో తమరికి విన్నవించి తమరి పాదాలకు నమస్కరించి, వేడుకుంటున్నాము. ఆదివాసిలమైన మేమూ అన్యాయానికి, అసౌకర్యానికి ,గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేస్తున్నాము.ఈ కార్యక్రమం, లో, డి, బి,ఎఫ్,బి,శంకర్, మనుబోతులపాడు సర్పంచ్ పోడియం పవన్, మారత్తమ్మ సేవా స్వచ్ఛంద సంస్థ ఇసనపల్లి శ్రీనివాసరావు, కే రాధాకృష్ణ, నాతరి రంజిత్, రాజాము కామేశ్వరరావు,సవలం జోగయ్య,వెట్టి ఇరమయ్య, కట్టం గంగయ్య,మీడియం సలమయ,మడివి ఇరమయ్య,మడకం కృష్ణ, మడకం శంకర్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ మధు శేఖర్ కి డీజే దయానంద్

రోటరీ అధ్యక్షుడు శాలువాతో సన్మానం





నిజామాబాద్ జిల్లా: ఆర్మూర్, నవంబర్ 10 (తొలివార్త) : దీపావళి పండుగ పురస్కరించుకునే ఆర్మూర్ పట్టణానికి చెందిన డాక్టర్ మధుశేఖర్ ని డీజే దయానంద రోటరీ అధ్యక్షులు ఘనంగా సన్మానించారు. మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టి ఆర్మూర్ పట్టణ ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండాలని ఆయన కోరారు.

మాజీ ఎంపీపీ బడుగు దానయ్య మృతి పట్ల ఎమ్మెల్యే కుంభం సంతాపం

పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే





భూదాన్ పోచంపల్లి, నవంబర్ 10 (తొలి వార్త) భూదాన్ పోచంపల్లి మండల తొలి ఎంపీపీగా 1987 నుంచి 1992 వరకు సేవలందించిన బడుగు దానయ్య (68) అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతి పట్ల భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తీవ్ర గ్రాంథి, సంతాపం వ్యక్తం చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బడుగు దానయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూదాన్ పోచంపల్లి మండల తొలి ఎంపీపీగా బాధ్యతలు నిర్వహించిన బడుగు దానయ్య మండల అభివృద్ధికి, ప్రజాసేవకు తన వంతు కృషి చేశారని పేర్కొన్నారు. ఆయన మృతి స్థానిక ప్రజలకు, కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. దానయ్య కుటుంబ సభ్యులకు ఈ విషాద సమయంలో మనోధైర్యం కలగాలని ఆకాంక్షిస్తూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

కమ్యూనిస్టు ఉద్యమంలో చెరగని ముద్ర.. ఎలగందుల రాములమ్మ



వలిగొండ, నవంబర్ 10 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన ఎలగందుల రాములమ్మ (వెంకటాపురం) మృతి పార్టీకి తీరని లోటని పలువురు కమ్యూనిస్టు పార్టీ నాయకులు పేర్కొన్నారు. వలిగొండ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన సీపీఐ జిల్లా సమితి సభ్యుడు ఎలగందుల అంజయ్య తల్లి ఎలగందుల రాములమ్మ మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకు కన్నుమూశారు. ఆమె మరణవార్తతో కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు, కమ్యూనిస్టు పార్టీ శ్రేణుల్లో విషాదం నెలకొంది. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు రాములమ్మ మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. కమ్యూనిస్టు పార్టీ పట్ల అంకితభావంతో ఉంటూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాల పట్ల నిబద్ధతతో ప్రజా ఉద్యమాలకు అందించిన ప్రోత్సాహం, సహకారం మరువలేనివని పేర్కొన్నారు. ప్రజా ఉద్యమాల పట్ల ఆమెకున్న అభిమానం, కమ్యూనిస్టు భావజాలం పట్ల చూపిన నిబద్ధత పార్టీ శ్రేణులకు స్ఫూర్తిదాయకమని తెలిపారు. రాములమ్మ మరణం వారి కుటుంబానికే కాకుండా కమ్యూనిస్టు ఉద్యమానికి కూడా తీరని లోటని పేర్కొంటూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి రాములమ్మ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని నాయకులు నివాళులర్పించారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను గడువులోగా పూర్తి చేయాలి

లబ్ధిదారులకు సూచించిన ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి







వలిగొండ, నవంబర్ 10 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణాలను లబ్ధిదారులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని వలిగొండ మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి. జలంధర్ రెడ్డి సూచించారు. మంగళవారం మండల పరిధిలోని సుంకిశాల, పులిగిల్ల, కేర్చిపల్లి, వెల్పర్తి గ్రామ పంచాయతీలను ఎంపీడీవో సందర్శించి, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మంజూరైన ఇళ్ల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయా గ్రామాల్లో నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించడంతో పాటు లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, నిర్మాణ స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఆర్థిక సహాయం అందిస్తోందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని సూచించారు. నిర్దేశించిన నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టి, ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత సమయంలో ఇళ్లను పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికలు, ఇతర ప్రభుత్వ రికార్డులను తనిఖీ చేశారు. కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. అన్ని రిజిస్టర్లను సక్రమంగా నిర్వహిస్తూ, ఎప్పటికప్పుడు అవసరమైన వివరాలను నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పారదర్శకంగా చేరేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని, గ్రామ పంచాయతీల్లో పరిపాలనా వ్యవహారాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో సూచించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహించకుండా విధుల పట్ల అంకితభావంతో పనిచేయాలని సిబ్బందికి తెలిపారు.

కుటుంబ కలహాలు... కడతేరిన జీవితం!

భార్య దూరమైందనే మనోవేదనతో భర్త ఆత్మహత్య...

పిల్లల భవిష్యత్తుపై తీరని ప్రశ్నలు!

తల్లిదండ్రులకి కడుపు కోత





భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 10 (తొలివార్త) బూర్గంపాడు మండలం మొరంపల్లి బంజర గ్రామంలో శనగ సాంబశివరావు (31) కుటుంబ కలహాలు, దాంపత్య జీవితంలో ఏర్పడిన విభేదాలు ఓ నిండు ప్రాణాన్ని బలిగొన్న విషాద ఘటన మొరంపల్లి బంజర్‌లో చోటుచేసుకుంది. భార్య దూరమైందనే మనోవేదనతో శనగ సాంబశివరావు అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మరణానికి ముందు ఆయన తన భార్య సుకన్యను ఉద్దేశించి రాసిన సందేశం కుటుంబ బంధాలపై ఆలోచింపజేస్తోంది. భార్యతో కలిసి సంతోషంగా జీవించాలని ఎన్నోసార్లు కోరుకున్నానని, కుటుంబంలో గొడవలు వద్దని చెప్పినా పరిస్థితులు తనకు అనుకూలంగా మారలేదని ఆ సందేశంలో పేర్కొన్నాడు. తనకు కాలు సరిగా పనిచేయకపోవడం, ఆర్థిక ఇబ్బందులు, కుటుంబంలో తరచూ తలెత్తుతున్న విభేదాలు తనను తీవ్ర మానసిక వేదనకు గురిచేశాయని తెలిపాడు. తన భార్యపై ఎంతో ప్రేమ ఉందని, ఆమెతో పాటు పిల్లలను విడిచి ఉండలేనని, పిల్లలు 'డాడీ ఎక్కడ?' అని అడిగితే ఏం సమాధానం చెప్పాలని ఆవేదన వ్యక్తం చేశాడు. ముఖ్యంగా తన పిల్లల భవిష్యత్తు, వారి ఆలనాపాలన గురించి తలచుకుంటూ తీవ్ర భావోద్వేగానికి గురయ్యాడు. తన వల్ల భార్యకు ఏమైనా బాధ కలిగితే క్షమించాలని కోరుతూ చివరి సందేశాన్ని రాశాడు. ఈ ఘటనతో ఇద్దరు పిల్లలు తండ్రిని కోల్పోవడంతో కుటుంబంలో విషాదం నెలకొంది. చిన్నారులకు తండ్రి ప్రేమ, కుటుంబానికి పెద్ద దిక్కు దూరమవడం స్థానికులను కలచివేసింది. కుటుంబ కలహాలు పరిష్కారానికి ఆత్మహత్య మార్గం కాదు! జీవితంలో భార్యాభర్తల మధ్య అభిప్రాయ భేదాలు రావడం సహజమే. అయితే వాటిని పరస్పర అవగాహనతో, సహనంతో, పెద్దల సమక్షంలో చర్చించుకుని పరిష్కరించుకోవాలి. క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తాయి. ముఖ్యంగా పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయి. సమస్యలు ఎదురైనప్పుడు ఆత్మహత్య ఆలోచనలకు లోనుకాకుండా కుటుంబ సభ్యులు, స్నేహితులు, మానసిక నిపుణుల సహాయం తీసుకోవాలని ఈ విషాద ఘటన సమాజానికి మరోసారి గుర్తుచేస్తోంది.

వేపలగడ్డ గ్రామ పంచాయతీలో

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన

సర్పంచ్ బొల్లి నిరోష





భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 10 (తొలివార్త) వేపలగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని పోలవరం గ్రామంలో వికసిత్ భారత్ -- జీ రామ్ జీ (వి బిబిజి రామ్ జి) పథకం ద్వారా చేపట్టనున్న సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు సర్పంచ్ బొల్లి నిరోష భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. అనంతరం గ్రామంలోని స్థానిక అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి, అక్కడి పరిసరాలను, పిల్లలకు అందుతున్న సౌకర్యాలను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రంలో అవసరమైన సౌకర్యాలు, పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ బొల్లి నిరోష తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొల్లి నిరోష, గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. కిరణ్ కుమార్, ఏపీవో విజయ లక్ష్మి, టి ఎ స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ కణితి రామకృష్ణ,పంచాయతీ సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీలకు జనరల్ ఫండ్స్..సర్పంచ్ ల హర్షం...!

దండు మల్కాపురం సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్



చౌటుప్పల్,నవంబర్ 10(తొలివార్త):గ్రామపంచాయతీలకు సాధారణ నిధుల కోసం ప్రత్యేక బ్యాంకు ఖాతాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల దండు మల్కాపురం గ్రామపంచాయతీ పాలకవర్గం హర్షం వ్యక్తం చేసింది.గ్రామపంచాయతీ ద్వారా వసూలయ్యే పన్నుల ఆదాయాన్ని గ్రామ అభివృద్ధి,ప్రజా అవసరాల కోసం నేరుగా వినియోగించుకునే అవకాశం కల్పించడం చారిత్రాత్మక నిర్ణయమని పాలకవర్గం అభిప్రాయపడింది.ఈ మేరకు మంగళవారం జరిగిన పాలకవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్న గౌరవ మంత్రికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు.ఈ సమావేశంలో గ్రామ సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ మరియు వార్డు సభ్యులు పాల్గొన్నారు.

జన్ జాతి గౌరవ దివస్ ఘనంగా వేడుకలు

గిరిజన సంస్కృతికి ఘన నివాళి

సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో



భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 10 (తొలివార్త) బూర్గంపాడు మండలం కృష్ణ సాగర్ గ్రామపంచాయతీ పరిధిలో జన్ జాతి గౌరవ దివస్ వేడుకలను సర్పంచ్ తాటి వాణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించేలా గిరిజన కళాకారులు సంప్రదాయ వేషధారణలో డోలు వాయిద్యాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. గిరిజనుల వీరత్వం, త్యాగాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటూ వారి సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి వాణి తో పాటు ఉపసర్పంచ్ భూక్య మోహన్ రావు, గ్రామపంచాయతీ కార్యదర్శి ఎం. నాగిరెడ్డి, పాలకవర్గ సభ్యులు పద్దం రాజు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గౌరవ సర్పంచ్ తాటి వాణి కృష్ణసాగర్ గ్రామపంచాయతీ బూర్గంపాడు మండలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

ధర్మోజిగూడెంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై ఆందోళన

ఇందిరమ్మ కమిటీ ఏకపక్ష నిర్ణయాలు..!

ఇల్లు ఉన్నవారికి మళ్లీ ఇళ్లా..?

బీజేపీ,సీపీఎం, బీఆర్ఎస్ పార్టీల ఆధ్వర్యంలో ధర్నా..

విచారణ జరిపించాలని డిమాండ్



చౌటుప్పల్,నవంబర్10 (తొలివార్త): యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ధర్మోజిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.గ్రామపంచాయతీ తీర్మానాలు లేకుండానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారని,లబ్ధిదారుల ఎంపికలో ఏకపక్షంగా వ్యవహరిస్తూ రాజకీయ పక్షపాతానికి పాల్పడుతున్నారని ఆరోపిస్తూ బీజేపీ,సీపీఎం,బీఆర్ఎస్ పార్టీల నాయకులు,గ్రామ ప్రజలు కలిసి ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందినవారు,ప్లాట్లు పొందివిక్రయించుకున్నవారు,ఇప్పటికే సొంత ఇళ్లు ఉన్నవారికి సైతం రెండో విడతలో ఇళ్లు కేటాయించడం బాధాకరమని అన్నారు.నిజమైన నిరుపేదలకు, ఇల్లు లేని అర్హులైన కుటుంబాలకు అన్యాయం జరుగుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో మిత్రపక్షాల సహకారంతో విజయం సాధించినప్పటికీ, గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందినవారే అన్ని నిర్ణయాలు తీసుకుంటున్నారని, బీజేపీ, సీపీఎం, బీఆర్ఎస్ పార్టీల నాయకులకు కనీస సమాచారం లేకుండా ఇందిరమ్మ కమిటీలు, లబ్ధిదారుల ఎంపికలో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. మొదటి విడతలో ఇళ్లు మంజూరై సుమారు 15 ఇళ్లు మంజూరు అయినా 13 ఇళ్లు మాత్రమే పూర్తయ్యాయని,మరో రెండు ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికీ ప్రారంభం కాలేదని తెలిపారు.ఇంటి నిర్మాణానికి అవసరమైన విద్యుత్ మీటర్లు,ఇతర అనుమతులు, గ్రామపంచాయతీ పన్నుల చెల్లింపుల విషయంలోనూ లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.ఇందిరమ్మ కమిటీల ఏర్పాటు,లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరపాలని,అనర్హులకు కేటాయించిన ఇళ్లను పరిశీలించి నిజమైన పేదలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల సింహాద్రి,బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు గునుగంటి స్వామి గౌడ్,సీపీఎం పార్టీ కార్యదర్శి కొంతం శ్రీనివాస్ రెడ్డి,గ్రామ ఉప సర్పంచ్ ఫకీర్ శ్రీనివాస్ రెడ్డి,వార్డు సభ్యులు పిసాటి దామోదర్ రెడ్డి,పిసాటి కిరణ్ రెడ్డి,జాల మల్లేష్,సురుకంటి లింగారెడ్డి,ఫకీర్ పెంటారెడ్డి,కొంతం ఎల్లారెడ్డి, జంగం అంజయ్యతో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ అయ్యప్ప దేవాలయానికి నూతన కమిటీ..

నూతన అధ్యక్షుడిగా దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి

ప్రధాన కార్యదర్శిగా తూర్పాటి శంకర్ ఏకగ్రీవ ఎన్నిక



చౌటుప్పల్,నవంబర్ 10(తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయ నూతన కమిటీని ఎన్నుకున్నారు.నూతన అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.మంగళవారం దేవాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్ సమక్షంలో ఈ ఎన్నిక జరిగింది.దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురుస్వామి,మాజీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్,మాజీ ప్రధాన కార్యదర్శి చింతల సాయిలు పర్యవేక్షణలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు.నూతన అధ్యక్షుడిగా దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శిగా తూర్పాటి శంకర్ లను మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ ప్రకటించారు.ఈ కార్యక్రమంలో దేవాలయ సలహాదారులు దాచేపల్లి ప్రకాష్ గుప్తా,అయ్యప్ప స్వామి విగ్రహ దాత కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా,కంచరకుంట్ల వెంకటరెడ్డి,ఉప్పు ఆంజనేయులు,అంతటి రాము గౌడ్,తాడూరు పరమేష్,పెద్దగోని రమేష్ గౌడ్,ముత్యాల ప్రభాకర్ రెడ్డి,ఎలుగుబెల్లి అనిల్,కర్నాటి శ్యాంప్రసాద్,సుక్క సుదర్శన్,డాక్టర్ అనిల్,తిరందాసు జగన్నాథ్,బొడ్డు రాజేందర్ రెడ్డి,మలిగే శ్రీను,తూర్పునూరు నరసింహ గౌడ్,శశి,బోరం ప్రకాష్ రెడ్డి,దేవాలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పావని రమేష్ గౌడ్ మాట్లాడుతూ..దేవాలయ నిర్మాణ సమయంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణం జరిగిందని అన్నారు.నూతన కమిటీ బాధ్యతలు స్వీకరించే సమయంలో అందరినీ కలుపుకొని ఆలయ అభివృద్ధి చేయాలని,మున్సిపల్ పాలకవర్గం దేవాలయ అభివృద్ధి విషయంలో ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేశారు.దేవాలయ నిర్మాణం కొరకు కృషి చేసిన ప్రతి ఒక్కరిని అభినందిస్తూ,తన వ్యక్తిగత సహకారం కూడా ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.



కరువు సాయంను వెంటనే ప్రకటించాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ డిమాండ్.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 10,తొలి వార్త ప్రతి నిధి. సిపిఐ తెలంగాణ రాష్ట్ర సమితి పిలుపు మేరకు నేడు భారత కమ్యూనిస్టు పార్టీ మేడ్చల్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కరువు వల్ల ఉపాధి కోల్పోతున్న మరియు పంట నష్టం తో ఇబ్బంది పడే రైతులను కార్మికులను ఆదుకోవాలనే డిమాండ్ తో నేడు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి ఎస్ బోస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ జిల్లాలోని ఐదు మండలాలను కరువు ప్రాంతంగా ప్రకటించకపోవడం వల్ల అక్కడి రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 15 మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కరువు వల్ల ఉపాధి కోల్పోయే పట్టణ ప్రాంత కార్మికులకు విభిజి రాంజీ ద్వారా ఉపాధి హామీని కల్పించాలని ,ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు ఉచితంగా అందించాలని, పంట నష్టపోయే రైతులకు కుటుంబానికి 50వేల రూపాయలు తక్షణ సహాయాన్ని ప్రకటించాలని, మంచినీటికి కొరత లేకుండా ఇప్పటి నుండే తగిన చర్యలు తీసుకోవాలని, విద్యుత్తు నిరంతరాయంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అఖిల పక్షాన్ని పిలిచి తీసుకున్నటువంటి అభిప్రాయాలను తక్షణమే అమలు పరచాలని కేవలం సమావేశాలు నిర్వహించి ప్రకటనలకు పరిమితం కాకుండా చేతల్లో చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్ని కూడగట్టి పెద్ద ఎత్తున పోరాటాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్ మాట్లాడుతూ ఎల్ నినో అనే కరువు వల్ల నష్టపోతున్నది పేద, మధ్య తరగతి వరకు ప్రజలేనని కానీ దానికి ప్రధాన కారణం పర్యావరణ కాలుష్యం అని ఆ పర్యావరణ కాలుష్యానికి మైనింగ్ మరియు అడవుల నరికివేత వల్లే నని అన్నారు. అడవులను నరికివేసి, మైనింగ్ చేసే పెట్టుబడిదారులు అధిక లాభాలు అర్జిస్తూ పర్యావరణ కాలుష్యానికి కారణమై పేద ప్రజలకు నష్టం చేకూరుస్తున్నారని కావున కేంద్ర ప్రభుత్వం పర్యావరణ కాలుష్య కారకులైనటువంటి పెట్టుబడిదారీ వర్గాలపై పన్నులను పెంచి, పేద ప్రజలపై ఉన్న పన్నును తగ్గించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నీటి లభ్యత లేని రాష్ట్రాలకు మిగులు ఉన్న రాష్ట్రాల నుండి మంచినీటిని సరఫరా చేసి ప్రజలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణ ప్యాకేజీని ప్రకటించి ప్రజలలో మనోధైర్యాన్ని నింపి వారి సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రధానంగా కేంద్ర ప్రభుత్వం పైనే ఉన్నదని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా నిత్యవసర వస్తువులను అందించాలని బ్లాక్ మార్కెట్ కి కారణమైనటువంటి నూతన వ్యవసాయ చట్టాలను రద్దుచేసి రైతాంగానికి ఉపయోగపడేలా చట్టాలను చేయాలని పట్టణ ప్రాంత ప్రజలకు కూడా ఉపాధి హామీ ద్వారా ఉద్యోగ భద్రతను కల్పించాలని డిమాండ్ చేశారు ఈ కరువును రాష్ట్ర ప్రభుత్వముల పై వదలకుండా కేంద్రమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా డిప్యూటీ కలెక్టర్ విజయేందర్ రెడ్డి కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చైతన్య గీతాలను ఆలపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డిజి సాయిల్ గౌడ్, కే ఏసురత్నం ,కే ధర్మేంద్ర మరియు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్, జిల్లా కార్యదర్శి అన్వర్,జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మి, రచ్చ కిషన్, కృష్ణ, సత్యప్రసాద్ ,వి శ్రీనివాస్, నిమ్మల నరసింహులు మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు హైమావతి ,మాధవి జిల్లా కౌన్సిల్ సభ్యులు నరేంద్ర ప్రసాద్, అమరావతి బాబు, యాదగిరి ,దశరథ్, కాసర్ల నాగరాజు, బాపిరాజు , ఈశ్వర్, రాములు గౌడ్, ప్రజానాట్యమండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రమీల, వి వెంకటాచారి గౌరవ అధ్యక్షులు ప్రవీణ్ మహిళా సమైక్య నాయకురాలు గిరిజ, మహాలక్ష్మి లతా, నర్సమ్మ, సువర్ణ, కవిత, అనసూయ, జిల్లా పార్టీ నాయకులు వెంకటేష్, బాలరాజు, బాపిరాజు, నాగరాజు, ఇస్తారి, మహేష్, చంద్రయ్య, సత్యనారాయణ, బాబు,సదానందం, అజీమ్, కృష్ణ, నర్సయ్య లతో పాటు వందలాది మంది కార్యకర్తలు హాజరయ్యారు.

అస్వస్థతకు గురై కోలుకుంటున్న ఆచార్య డాక్టర్ మద్దెల శివ కుమార్ ను పరామర్శించిన

కోనేరు సత్యనారాయణ చిన్ని సోదరులు



భద్రాద్రి జిల్లా నవంబర్ 10(తొలి వార్త) ఇటీవల అనారోగ్యంతో అస్వస్థతకు గురై కోలుకుంటున్న ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ను కొత్తగూడెం క్లబ్ సెక్రటరీ, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ అధినేత బిలయన్ కోనేరు పూర్ణచందర్రావు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు స్వర్గీయ కోనేరు రాజకీయ వారసులు కోనేరు,సత్యనారాయణ చిన్ని కొత్తగూడెంలోని మద్దెల గృహాన్ని మంగళవారం సందర్శించి, మద్దెలను పరామర్శించి, ఆదరించి ఓదార్చినారు.ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల తాను స్వర్గీయ మాజీ మంత్రి కోనేరు కి వ్యక్తిగత పిఏ గా పనిచేసిన అనుభవాలను, స్వర్గీయ కోనేరు నాగేశ్వరరావుతో మరియు కుటుంబ సభ్యులతో ఉన్న అనుబంధాన్ని సాన్నిహిత్యాన్ని, స్వర్గీయ కోనేరు మాజీ మంత్రివర్యులుగా, శాసనసభ్యులుగా ప్రాథమికంగా కొత్తగూడెం నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను, తాను కోనేరు తో ఉన్న అనుబంధంతో చేయించిన అభివృద్ధి కార్యక్రమాలను జ్ఞాపకం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ ఈ సమాజంలో మంచితనం మూగబోయిందని, మానవత్వం మంట కలిసిందని స్వప్రయోజనం స్వలాభాపేక్ష తప్ప, పక్కవాడిని పట్టించుకునే పరిస్థితులు లేవనినేను,అభ్యుదయవాదిగా ,అంబేద్కర్ వాదిగా కళాకారుడిగా ఎన్నో విధాలుగా ప్రతి ఒక్కరికి నా సేవలు అందించానని, పేదవారికి, వ్యాధిగ్రస్తులకు, మరణించిన కుటుంబాలకు, అవసరత ఉన్నవాళ్లకి కి కట్టుబడి, నా జీతంలో 60 శాతం, నా జీవితంలో 60 శాతం అప్పులు చేసి సైతం సేవలు అందించానని కానీ నేను అనారోగ్య పరిస్థితుల్లో చావు బతుకుల నుండి బయటపడిన నేను అమృతాన్ని అందించిన 100% ప్రజల్లో 90 శాతం మంది కనీసం చూడడానికి రాలేదని , పరామర్శించలేదని, మిగిలిన 10 శాతం లో ఐదు శాతం మంది హృదయపూర్వకంగా ప్రేమతో వచ్చి పరామర్శించి ఆదరించినారని,మిగతా ఐదు శాతం మొక్కుబడిగా వచ్చినారని, ఆచార్య డాక్టర్ మద్దెల ఆవేదన వ్యక్తం చేశారు.ఈ అస్తవ్యస్త అతలాకుతల స్వార్థపూరిత సమాజాన్ని మార్చడానికి మరొక ఏసుక్రీస్తు, మరొక అంబేద్కర్, మరొక మదర్ తెరిసా పుట్టాలేమో? అని సందేహం వెలిబుచ్చారు. హామీ ఇచ్చి, త్వరలో సంపూర్ణ స్వస్థత దిశగా ఆరోగ్యం పొందాలని అభిలషించారఈ ఆత్మీయ పరామర్శ కార్యక్రమంలో లయన్ కోనేరు పూర్ణచందర్రావు, శ్రీ కోనేరు సత్యనారాయణ (చిన్ని), కార్పొరేటర్ రావి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రటరీ అంతోటి పాల్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏనుగుల వెంగళరావు, కళ్యాణ్, మద్దెల ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ అభివృద్ధికి మరో ముందడుగు.. రూ.60 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 10,తొలి వార్త ప్రతి నిధి. గాజులరామారం: కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా గాజులరామారం డివిజన్ పరిధిలోని హెచ్ఏఎల్ కాలనీలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఈరోజు శంకుస్థాపన చేశారు. హెచ్ఏఎల్ ఈస్ట్, హెచ్ఏఎల్ వెస్ట్ కాలనీలలో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు హెచ్ఏఎల్ కాలనీ నుంచి ఆదర్శ్ నగర్ వరకు లింక్ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడానికి కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు కి, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జి. సృజన కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిందని, కనీసం సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గవ్యాప్తంగా అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తూ, ఇప్పటివరకు సుమారు రూ.30 కోట్ల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కే కే ఎం ట్రస్ట్ అధినేత డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ తో పాటు హెచ్ఏఎల్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులుఆంజనేయులు, వేణుగోపాల్ రెడ్డి, జగన్ గౌడ్, అలీ భాయ్, యాదగిరి, జేబీఎస్ మూర్తి, వేణు ప్రసాద్, వెంకటసుబ్బయ్య, రాంబాబు మరియు స్థానిక డివిజన్ అధ్యక్షుడు ఆంజనేయులు ముదిరాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బుచ్చిరెడ్డి , ఇంద్ర సేన రెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్,యం సాగర్, సుజిత్ రెడ్డి తదితరుల తో పాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

రికార్డు పరిశీలిస్తున్న ఎంపీడీవో సునీత

మెనూ ప్రకారం ఆహారం అందజేయాలి





నూతనకల్.. నవంబర్ 10 (తొలివార్త): సంక్షేమ వసతి గృహాలలో ప్రభుత్వ మెనూ పాటించాలని ఎంపీడీవో సునీత కోరారు. మంగళవారం మండల కేంద్రంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని అన్నారు. వసంత గృహంతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉండే విధంగా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ అంజయ్య పంచాయతి కార్యదర్శి సిబ్బంది ఉన్నారు.

బోడుప్పల్, మేడిపల్లిలో ఘనంగా శ్రీకృష్ణ సదర్ సమ్మేళనం..

ముఖ్య అతిథిగా పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ అజయ్ యాదవ్.



మేడిపల్లి, నవంబర్ 10; (తొలి వార్త) మల్కాజిగిరి కార్పొరేషన్ పరిధిలోని బోడుప్పల్ సర్కిల్, బోడుప్పల్ డివిజన్, మేడిపల్లి డివిజన్లో యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీకృష్ణ సదర్ సమ్మేళనానికి మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ మేయర్ తోటకూర అజయ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, సదర్ సమ్మేళనాన్ని ప్రారంభించారు. అనంతరం యాదవ సంఘం నాయకులు, పెద్దలు, యువకులతో కలిసి వేదుకల్లో పాల్గొన్నారు.శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. యాదవుల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సదర్ ఉత్సవాలు ఐక్యత, సోదరభావాన్ని చాటుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, సంఘం పెద్దలు, యువకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఎఐకెఎస్ అఖిలభారత 36వ రైతు మహాసభలు

మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు





భద్రాద్రి జిల్లా బూర్గంపాడు నవంబర్ 10 (తొలివార్త) రైతు మహాసభ పోస్టర్లు లక్ష్మీపురం సెంటర్లో నవంబర్ 10న ఆవిస్కరణ జరిగింది. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాటి బ్రిటిష్ సామ్రాజ్యవాదం వలసవాదానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో 1936లో అఖిల భారత కిసాన్ సభ ఏఐకేఎస్ ఆవిర్భవించి నేటికీ 90 సంవత్సరాలు అవుతున్నది. ప్రపంచం గుర్తింపు పొందిన వీర తెలంగాణ సాయుధ రైతంగ పోరాటాల పురిటి గడ్డ నల్లగొండలో మొట్టమొదటిసారిగా అఖిల భారత కిసాన్ సభ 36వ రైతు జాతీయ మహాసభలు నవంబర్ 15,16,17,18 లో జరుగుతున్నాయి. నవంబర్ 15న లక్షలాది మంది రైతులతో భారీ ప్రదర్శన బహిరంగ సభను నిర్వహిస్తున్నారు . ఈ మహాసభలకు దేశం నలుమూలల నుండి వస్తున్నారు. ఈ సభలు జయప్రదం చేయాలని నవంబరు 15న బహిరంగ సభకు బూర్గంపాడు మండలం నుండి పెద్ద సంఖ్యలో కదిలి రైతులు వ్యవసాయ కార్మికులు కార్మిక సంఘాలు సిపిఎం పార్టీ శ్రేణులు సానుభూతిపరులు అందరూ పెద్ద ఎత్తున 15వ తారీకున బయలుదేరి నల్గొండ పట్టణానికి చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు రాయల వెంకటేశ్వర్లు, ఎస్ కే బీద, గుంటక కృష్ణ, దుర్గారావు నాగేశ్వరావు, తాటి శ్రీను,అశోక్, వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

కైసర్‌నగర్‌లో 2బి ఏచ్ కే

ఇళ్ల పట్టాలు అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 10,తొలి వార్త ప్రతి నిధి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మహాదేవపురం పరిధిలోని కైసర్‌నగర్‌లో 2బి ఏచ్ కే ఇళ్లకు సంబంధించి గతంలోనే మంజూరైనప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాలను ఈరోజు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా కొర్పి లక్ష్మి, మమతా, గౌసియా బేగమ్‌లకు 2బి ఏచ్ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం కొలన్ హన్మంత్ రెడ్డి గారు మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని, పెండింగ్‌లో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డీసీసీ మైనారిటీ జనరల్ సెక్రటరీ షఫీ, వలీభాయ్, సరితా యాదవ్, యాద్గిరి తదితరులు పాల్గొన్నారు.ం

రవీందర్ ముదిరాజ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్: సూరారం ఎక్స్ రోడ్ సిద్ధి వినాయక నగర్,కొంపల్లి సర్కిల్ సిఎంసి పొంగుతున్న డ్రైనేజీ నీళ్లు,



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 10,తొలి వార్త ప్రతి నిధి. రవీందర్ ముదిరాజ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్: సూరారం ఎక్స్ రోడ్ నారాయణ హాస్పిటల్ ఎదురుగా సిద్ధి వినాయక నగర్ లో డ్రైనేజీ పొంగుతూ ఆ నీరు మెయిన్ రోడ్డు పై రావడంతో రాకపోకలకు ఇబ్బంది ఆ నీరు ప్రజలపై పడడంతో తీవ్ర ఇబ్బందిని ఎదుర్కొంటున్న విద్యార్థులు ప్రజలు ఆ దుర్వాసనతో దారిన పోయేవారు ముక్కు మూసుకొని వెళ్ళవలసి వస్తుంది కావున ఆ డ్రైనేజీని క్లీన్ చేయాలని మరి అక్కడ ఉన్న హాస్టల్ యజమానులకు డ్రైనేజీలో ఎటువంటి చెత్తాచెదారం వేయకూడదని నోటీసులు ఇవ్వాలని సామాజిక పర్యావరణ ప్రేమికులు కోల రవీందర్ ముదిరాజ్ సీఎం సి అధికారులకు తెలియపరుస్తున్నారు.

గురుకుల హాస్టల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్.బి.నగర్ 10 నవంబర్ (తొలివార్త) గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని జెడ్‌సీ కార్యాలయం వెనుక ఉన్న గురుకుల హాస్టల్‌ను ఎల్బీనగర్ శాసనసభ్యులు శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలు, భోజన నాణ్యత, తాగునీటి సదుపాయం, పారిశుద్ధ్యం తదితర అంశాలను పరిశీలించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో నీటి సమస్య తీవ్రంగా ఉందని గుర్తించారు. విద్యార్థులు వినియోగించే నీటిని 3, 4 అంతస్తులకు కూడా వారే తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందని తెలుసుకున్నారు. అలాగే 60 మూత్రశాలలకు కేవలం 8 మాత్రమే వినియోగంలో ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. మిగిలిన మూత్రశాలలను వెంటనే మరమ్మతులు చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి, పౌష్టికాహారం, స్వచ్ఛమైన తాగునీరు, పరిశుభ్రమైన వాతావరణం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని సుధీర్ రెడ్డి గారు స్పష్టం చేశారు. విద్యార్థుల సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని సూచించారు. హాస్టల్‌లో గుర్తించిన సమస్యలను వెంటనే పరిష్కరించి, విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,రమేష్ ముదిరాజ్,బిచినేపల్లి వెంకటేశ్వరరావు,శ్రీశైలం యాదవ్, రమణారెడ్డి, గండి సన్నియాదవ్,కొత్త రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్ల ఏసీపీ బంటు కిషన్ మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ విద్యార్థి సంఘం నాయకులు

చేవెళ్ల ఏసీపీ శ్రీ బంటు కిషన్ ని మర్యాదపూర్వకంగా కలిసి

శుభాకాంక్షలు తెలియజేసిన జాతీయ అధ్యక్షుడు విక్రమ్ గౌడ్



చేవెళ 10 నవంబర్ (తొలివార్త) : ఈ సందర్భంగా ఏసీపీ బంటు కిషన్ మాట్లాడుతూ, బడుగు, బలహీన వర్గాల పిల్లలు విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, విద్య ద్వారానే వారి జీవితాల్లో మార్పు వచ్చి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు పడతాయని పేర్కొన్నారు.బీసీ సంఘాలు విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం చేస్తున్న కృషిని అభినందిస్తూ, ఈ సేవలను మరింత విస్తృతం చేసి ఎక్కువ మంది విద్యార్థులకు విద్యా అవకాశాలు, అవగాహన కల్పించే దిశగా కృషి చేయాలని సూచించారు.“విద్యతోనే విజ్ఞానం.. విజ్ఞానంతోనే అభివృద్ధి” అనే సందేశాన్ని ప్రతి విద్యార్థిలోకి తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా బీసీ విద్యార్థుల విద్యాభివృద్ధి, సామాజిక చైతన్యం, భవిష్యత్తు అవకాశాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించడం జరిగింది. శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో బిసి యువజన సంఘం జాతీయ అధ్యక్షులు శ్యాంకుర్మ, యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు రావులకోల్ నరేష్ ప్రజపతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పానుగంటి విజయ్ గౌడ్, విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రం రజక

సీపీఎస్ ఉద్యోగులకు గుడ్‌న్యూస్ ఓపీఎస్ ఎంచుకునే అవకాశం

సీపీఎస్ ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం భారీ ఊరట కల్పించింది. అర్హులైన ఉద్యోగులు పాత పింఛను విధానంలోకి మారేందుకు జీఓ జారీ చేసింది.ఏపీలోని కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సీపీఎస్) పరిధిలోని వేలాది మంది ప్రభుత్వ ఉద్యోగుల సుదీర్ఘ నిరీక్షణకు తెరపడింది. అర్హులైన ఉద్యోగులు పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)లోకి మారేందుకు వీలు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ మేరకు ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూశ్‌కుమార్ జీఓ ఎంఎస్ నంబర్ 158 ఉత్తర్వులను జారీ చేశారు. 2026 జులై 13న ఇచ్చిన జీఓ 53కు అనుగుణంగా, ఈ ప్రక్రియను పారదర్శకంగా, కాలపరిమితితో పూర్తి చేసేందుకు వీలుగా సమగ్రమైన కార్యాచరణ మార్గదర్శకాలను ఇందులో పొందుపరిచారు.ప్రభుత్వ నిబంధనల ప్రకారం 2004 సెప్టెంబర్ 1 కంటే ముందు ఉద్యోగ నోటిఫికేషన్ విడుదలైన వారికి మాత్రమే ఇది వర్తిస్తుంది. నోటిఫికేషన్ ముందుగా వచ్చి 2004 సెప్టెంబర్ 1 లేదా ఆ తర్వాత నియామకం పొంది ప్రస్తుతం సీపీఎస్ పరిధిలో ఉన్నవారందరూ ఈ పాత పెన్షన్ ఎంచుకోవడానికి అర్హులు. ప్రస్తుతం విధుల్లో కొనసాగుతున్న వారితో పాటు, ఇప్పటికే పదవీ విరమణ చేసిన అర్హులైన ఉద్యోగులు, ఫ్యామిలీ పెన్షన్ పొందుతున్న లబ్ధిదారులు కూడా ఈ ఒక్కసారికి మాత్రమే ఇచ్చే అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఈ మేరకు అర్హులైన వారందరూ 2026 డిసెంబర్ 31లోగా తమ ఐచ్ఛికాలను సమర్పించాల్సి ఉంటుందని జీఓలో స్పష్టం చేశారు.కేంద్ర ప్రభుత్వ పరిధిలోని నేషనల్ పెన్షన్ సిస్టమ్ అమల్లోకి రాకముందే నియామక ప్రక్రియ ప్రారంభమైన ఉద్యోగులకు వన్-టైమ్ ఆప్షన్ ఇస్తూ కేంద్ర పెన్షన్ల సంక్షేమ శాఖ 2020-2023లో ఆఫీస్ మెమోరాండంలను జారీ చేసింది. ఆ పాలసీని యథాతథంగా స్వీకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సైతం ఈ ప్రయోజనాన్ని కల్పిస్తున్నట్లు జీఓలో పేర్కొన్నారు. ఏపీ వ్యాప్తంగా ఈ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో సాగాలని ఆర్థికశాఖ స్పష్టం చేసింది.ఈ మేరకు సంబంధిత నియామక అధికారులు, కార్యాలయ అధిపతులు వచ్చిన దరఖాస్తులను ఎలాంటి జాప్యం లేకుండా తనిఖీ చేసి, రికార్డులను పక్కాగా నిర్వహించాలని ఆర్థికశాఖ పేర్కొంది. గడువులోగా పెన్షన్ ప్రయోజనాలను ఖరారు చేయాలని ఆదేశించింది. సచివాలయ విభాగాలు, హెచ్ఓడీలు, ట్రెజరీ అధికారులు ఈ ఆదేశాలను పక్కాగా అమలు చేయాలని చెప్పింది. ఇందుకోసం జీఓ పూర్తి వివరాలను



ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో చూడవచ్చని ఆర్థికశాఖ తెలిపింది.

లోన్ యాప్‌లో రూ.40 వేల రుణం వేధింపులు భరించలేక కానిస్టేబుల్ ఆత్మహత్య

ఆన్‌లైన్ లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు భరించలేక పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఇంట్లో ఉరివేసుకొని ప్రాణాలు తీసుకున్నారు.ఆన్‌లైన్ లోన్ యాప్ నిర్వాహకుల వేధింపులు భరించలేక ఒక పోలీస్ కానిస్టేబుల్ ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటన హైదరాబాద్ పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం వెలుగు చూసింది. లోన్ యాప్‌లో తీసుకున్న రుణాన్ని వెంటనే తిరిగి చెల్లించకపోతే నగ్నంగా నిలబెడతామని యాప్ నిర్వాహకులు బెదిరించడంతో పోలీస్ కానిస్టేబుల్ బలవన్మరణానికి పాల్పడ్డాడు.

అప్పు కట్టాలని యాప్ నిర్వాహకుల వేధింపులు

ఇన్‌స్పెక్టర్ లక్ష్మీ నారాయణ రెడ్డి తెలిపిన కథనం ప్రకారం, రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం హర్షగూడకు చెందిన ముడవత్ శ్రీను (31), కొండాపూర్ బెటాలియన్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్నాడు. అతనికి ఏడాది క్రితం వివాహం జరిగింది. అయితే 4 నెలల క్రితం అతను తన యాప్ నుంచి రూ.40,000 అప్పు తీసుకున్నాడు. దానిని తిరిగి చెల్లించకపోవడంతో యాప్



నిర్వాహకులు అతడిని వేధించడం ప్రారంభించారు.

మనస్తాపానికి గురై ఆత్మహత్య

దీపావళి వేళ డ్యూటీకి సెలవులు పెట్టి ఆదివారం రోజు అతను ఇంట్లోనే ఉండగా, లోన్ యాప్ నిర్వాహకులు ప్రతి గంటకు ఫోన్ చేసి వేధించారు. తీసుకున్న రుణాన్ని వెంటనే తిరిగి చెల్లించకపోతే శ్రీను, అతడి భార్య నగ్న చిత్రాలను వారి కుటుంబ సభ్యులతో పాటు హర్షగూడ గ్రామస్థులకు పంపుతామని బెదిరించారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రీను, సోమవారం ఉదయం తన ఇంట్లో చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేశామని, దర్యాప్తు జరుగుతోందని తెలిపారు.

ఆత్మహత్య పరిష్కారం కాదు

జీవితమన్నాక ఏదో ఒక సందర్భంలో సమస్యలు ఎదురవడం సాధారణమని, వాటికి తగిన విధంగా ఆలోచిస్తే పరిష్కార మార్గాలు దొరుకుతాయని నిపుణులు చెబుతున్నారు. మీకు ఆత్మహత్యకు సంబంధించిన ఆలోచనలు వచ్చినా, తీవ్ర ఒత్తిడికి గురవుతున్నా, మీ సమస్యను ఇతరులతో పంచుకోవాలని భావిస్తున్నా, మీకు సహకరించేందుకు హెల్ప్‌లైన్ సెంటర్లు సిద్ధంగా ఉన్నాయి. అందుకోసం స్నేహ ఫౌండేషన్ - 04424640050 24ఁ7 అందుబాటులో ఉంటుంది లేదా టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ హెల్ప్‌లైన్ - 9152987821కి సంప్రదించవచ్చు. వీరు ఆదివారం మినహాయించి సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 8 నుంచి రాత్రి 10 గంటల వరకు అందుబాటులో ఉంటారు. వారిని సంప్రదించి మీ సమస్యలను వివరించవచ్చు. తద్వారా తగిన పరిష్కార మార్గాలను పొందవచ్చు.

చలికి వణుకుతున్న రాష్ట్రం పలు జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు

తెలంగాణలోని పలు ప్రాంతాల్లో చలి తీవ్రత అధికంగా ఉంటోంది. ఈ నేపథ్యంలో వాతావరణ శాఖ రాష్ట్రంలోని 29 జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.మొన్నటి వరకు తుపానులను ఎదుర్కొన్న రాష్ట్రం, నేడు చలికి వణికిపోతోంది. శీతాకాలం ప్రారంభంలోనే ఉష్ణోగ్రతలు కనిష్ఠంగా 15 డిగ్రీల వరకు చేరుతున్నాయి. వివరాల్లోకి వెళితే, రాష్ట్రంలోని పలు ప్రాంతాలను ఇప్పటికే చలి గజగజా వణికిస్తోంది. రానున్న 3 రోజుల్లో చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. కనిష్ఠ ఉష్ణోగ్రతలు మరింత పడిపోతాయని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే 29 జిల్లాలకు పసుపు రంగు హెచ్చరికలు జారీ చేసింది.

12 డిగ్రీలకు పడిపోయే అవకాశం

ఖమ్మం, జోగులాంబ గద్వాల, సూర్యాపేట, జనగామ జిల్లాలు మినహా ఇతర జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. కుమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, నిర్మల్, వనపర్తి జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 12 డిగ్రీల వరకు పడిపోవచ్చని వెల్లడించింది.

వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

దీంతోపాటు తెల్లవారుజాము నుంచి ఉదయం వరకు అనేక చోట్ల పొగ మంచు ఏర్పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలోనే వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. దేశంలోని ఈశాన్యం నుంచి రాష్ట్రం వైపు వీస్తున్న అల్పపీడన గాలులే చలి పెరగడానికి కారణమని శాస్త్రవేత్తలు స్పష్టం చేన్నారు.

ఆదిలాబాద్‌లో 14.7 డిగ్రీలు

ఆదిలాబాద్ జిల్లాలో అత్యల్ప కనిష్ఠ ఉష్ణోగ్రత 14.7 డిగ్రీల సెల్సియస్‌గా నమోదైంది. ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు రాష్ట్రవ్యాప్తంగా 15 జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 14.7



నుంచి 15 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. కామారెడ్డి, జనగామ, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లాల్లో 14.8 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది. 18 జిల్లాల్లో 15.1 నుంచి 19.5 డిగ్రీల సెల్సియస్ మధ్య ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్‌లో 16.1 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదైంది.

1.80 లక్షల ఎకరాల్లో భారీ నగరం.. ఫ్యూచర్ సిటీ ప్లాన్ రెడీ

హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్ సిద్ధం


1.80 లక్షల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో నగరాభివృద్ధి

ప్రణాళిక రూపొందించిన సింగపూర్ సంస్థ 'డీపీ ఆర్కిటెక్ట్స్'

లైఫ్ సైన్సెస్, ఏఐ సిటీ, హెల్త్ సిటీ వంటి ప్రత్యేక జోన్ల ఏర్పాటు

భూముల జోనింగ్‌పై రైతులు, యజమానుల్లో నెలకొన్న ఉత్కంఠ

హైదరాబాద్ శివార్లలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన 'ఫ్యూచర్ సిటీ' మాస్టర్ ప్లాన్ సిద్ధమైంది. సింగపూర్‌కు చెందిన ప్రఖ్యాత సంస్థ 'డీపీ ఆర్కిటెక్ట్స్' అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఈ ప్రణాళికను రూపొందించింది. మొత్తం 1.80 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రూపుదిద్దుకోనున్న ఈ నగరం మాస్టర్ ప్లాన్‌ను త్వరలో జరిగే తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో ఆవిష్కరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.పురపాలక శాఖ అధికారుల సమాచారం ప్రకారం, ఫ్యూచర్ సిటీ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎఫ్‌సీడీఏ) పరిధిలోని 7 మండలాలు, 71 రెవెన్యూ గ్రామాల్లో సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ఈ ప్రణాళికను రూపొందించారు. నగరాల అస్తవ్యస్త విస్తరణకు అడ్డుకట్ట వేస్తూ,



పర్యావరణ సమతుల్యతను కాపాడటం దీని ముఖ్య ఉద్దేశం. భూ వినియోగ ప్రణాళిక కింద వ్యవసాయ, నివాస, పారిశ్రామిక, వాణిజ్య, పర్యావరణ పరిరక్షణ ప్రాంతాలను స్పష్టంగా విభజించారు. పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తూనే ఉద్యోగుల నివాసాలు, విద్య, వైద్యం వంటి సామాజిక వసతులపై దృష్టి సారించారు. 2047 నాటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ ప్లాన్‌లో రవాణా సౌకర్యాలకు పెద్దపీట వేశారు. ఔటర్ రింగ్ రోడ్డు, రీజినల్ రింగ్ రోడ్డు, జాతీయ రహదారులను అనుసంధానించనున్నారు. పర్యావరణ అనుమతులపై నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో పిటిషన్ దాఖలు కావడంతో, చెరువులు, నాలాలు, అటవీ ప్రాంతాల పరిరక్షణకు ఈ ప్రణాళికలో స్పష్టమైన మార్గదర్శకాలు చేర్చారు.

వివిధ జోన్లకు భూ కేటాయింపులు ఇలా..

ఈ మాస్టర్ ప్లాన్‌లో వివిధ రంగాలకు ప్రత్యేక జోన్లను కేటాయించారు. ఇందులో లైఫ్ సైన్సెస్ హబ్‌కు 4,000 ఎకరాలు, నివాస ప్రాంతాలకు 2,477 ఎకరాలు, ఎలక్ట్రిక్ వాహనాలు-ఎనర్జీ పార్కులకు 1,976 ఎకరాలు కేటాయించారు. అలాగే హెల్త్ సిటీకి 594 ఎకరాలు, ఏఐ సిటీకి 403 ఎకరాలు, డేటా సెంటర్ హబ్‌కు 313 ఎకరాలు, ఎడ్యుకేషన్ హబ్‌కు 255 ఎకరాలు కేటాయించారు.మరోవైపు, మాస్టర్ ప్లాన్ సిద్ధమైన నేపథ్యంలో తమ భూములు ఏ జోన్ పరిధిలోకి వస్తాయోనన్న ఆందోళన రైతులు, భూ యజమానులు, రియల్ ఎస్టేట్ వర్గాల్లో నెలకొంది. రైతుల హక్కులు, భూసేకరణ, పరిహారం వంటి అంశాలపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. హైదరాబాద్‌కు దక్షిణంగా రంగారెడ్డి జిల్లాలో ఓఆర్ఆర్, శ్రీశైలం, నాగార్జునసాగర్ హైవేల మధ్య విస్తరించి ఉన్న ఈ నగరాన్ని 'నెట్-జీరో స్మార్ట్ సిటీ'గా అభివృద్ధి చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం.

ప్రకాశం జిల్లాలో కాలి బూడిదైన ప్రైవేట్ బస్సు.. డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం

కడప నుంచి విజయవాడ వెళ్తుండగా ఘటన

ముందు టైరు పేలడంతో మంటలు చెలరేగినట్లు నిర్ధారణ

ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు

ప్రకాశం జిల్లాలో పెను ప్రమాదం త్రుటిలో తప్పింది. 33 మంది ప్రయాణికులతో వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ప్రయాణికులంతా సురక్షితంగా ప్రాణాలతో బయటపడ్డారు. ఈ ఘటన వలేటివారిపాలెం మండలం చుండి సమీపంలో అర్ధరాత్రి దాటిన తర్వాత చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళ్తే, ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు 33 మంది ప్రయాణికులతో కడప నుంచి విజయవాడకు బయలుదేరింది. మార్గమధ్యంలో చుండి వద్దకు రాగానే బస్సు ముందు టైరు ఒక్కసారిగా పెద్ద శబ్దంతో పేలిపోయింది. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్, వాహనాన్ని రోడ్డు పక్కన నిలిపివేశారు.ంటైరు పేలిన వెంటనే మంటలు చెలరేగడాన్ని గమనించిన డ్రైవర్, ప్రయాణికులను అప్రమత్తం చేసి అందరినీ హుటాహుటిన బస్సు నుంచి కిందకు దించే శారు. ప్రయాణికులంతా కిందకు దిగిన కొద్దిసేపటికే మంటలు వ్యాపించి బస్సు పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ ఘటనపై కేసు



నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. డ్రైవర్ సమయస్ఫూర్తి వల్లే పెను విషాదం తప్పిందని ప్రయాణికులు, అధికారులు ఊపిరి పీల్చుకున్నారు.

తెలంగాణ నిరుద్యోగులకు శుభవార్త..

వైద్యశాఖలో 2,929 పోస్టుల భర్తీకి రంగం సిద్ధం



తెలంగాణ వైద్యారోగ్య శాఖలో మరో భారీ నియామక ప్రక్రియకు రంగం సిద్ధమవుతోంది. వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న 2,929 పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. వీటిలో 996 పోస్టులకు ఆర్థిక శాఖ ఇప్పటికే అనుమతి ఇవ్వగా, మరో 1,933 పోస్టులకు ఆమోదం లభించాల్సి ఉంది. త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడే అవకాశం ఉంది.ఆర్థిక శాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన 996 పోస్టుల్లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ (198), ఆయుష్ ఫార్మసిస్ట్ గ్రేడ్-2 (308), టెక్నీషియన్ (290) వంటి కీలకమైన పోస్టులు ఉన్నాయి. వీటితో పాటు బయోమెడికల్ ఇంజనీర్లు, ఫిజియోథెరపిస్టులు, రేడియోగ్రాఫర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఏఎన్ఎం పోస్టులను కూడా భర్తీ చేయనున్నారు. ఈ నియామకాలను తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ), ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్, వైద్య విద్య సంచాలకులు (డీఎంఈ), ఆయుష్, ఎంఎన్‌జే వంటి పలు విభాగాల్లో చేపట్టనున్నారు. ప్రభుత్వం అనుమతి కోసం ఎదురుచూస్తున్న 1,933 పోస్టుల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ (716), సివిల్ అసిస్టెంట్ సర్జన్ (మొత్తం 422), స్టాఫ్ నర్సు (194), ల్యాబ్ టెక్నీషియన్ (96) వంటి ముఖ్యమైన ఖాళీలు ఉన్నాయి. వీటికి కూడా ఆర్థిక శాఖ నుంచి ఆమోదం రాగానే నోటిఫికేషన్లు విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. ఈ నియామక ప్రక్రియను మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డు (ఎంఆర్‌బీ) ద్వారా వేగవంతం చేయనుండగా, జూనియర్ అసిస్టెంట్ పోస్టులను మాత్రం టీఎస్‌పీఎస్సీ భర్తీ చేయనుంది.కాగా, ప్రస్తుతం ఎంఆర్‌బీ ఆధ్వర్యంలో 2,711 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. ఇందులో 1,931 ఎంపీహెచ్ఏ (మహిళ) పోస్టుల నియామకాలు దాదాపు పూర్తికాగా, త్వరలో తుది జాబితా రానుంది. మరోవైపు, 48 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులకు 4 వేలకు పైగా దరఖాస్తులు రావడంతో, వాటి పరిశీలనకు సమయం పడుతోందని అధికారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైద్యశాఖలో ఇప్పటివరకు 13,401 పోస్టులను భర్తీ చేయడం గమనార్హం.

వనపర్తి జిల్లాలో 900 ఏళ్ల నాటి శాసనం.. వెలుగులోకి చారిత్రక నిజాలు



తెలంగాణ చారిత్రక సంపదలో మరో కీలక ఆధారం వెలుగులోకి వచ్చింది. వనపర్తి జిల్లా, కోటకొండలోని ఒక శివాలయంలో సుమారు 900 ఏళ్ల నాటి పురాతన శాసనాన్ని చరిత్రకారులు గుర్తించారు. ఇది కల్యాణి చాళుక్య చక్రవర్తి ఆరవ విక్రమాదిత్యుడి (త్రిభువనమల్ల దేవుడు) కాలం నాటిదని నిర్ధారించారు. ఇప్పటివరకు ఎవరికీ అంతుచిక్కని ఈ శాసనాన్ని కొత్త తెలంగాణ చరిత్ర బృందం పరిశోధకులు వెలుగులోకి తెచ్చారు.కొత్త తెలంగాణ చరిత్ర బృందం సభ్యులు బైరోజు చంద్రశేఖర్, డా. బైరోజు శ్యామ్ సుందర్, హనుమానగరి వేమారెడ్డి, పండ్రప్రగడ రామారావు ఈ శాసనాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి నమోదు చేశారు. బృందం అధ్యక్షుడు శ్రీరామోజు హరగోపాల్ దీనిని చదివి చారిత్రక వివరాలను విశ్లేషించారు.

శాసనంలో ఏముందంటే

ఈ శాసనాన్ని క్రీ.శ. 1118 మే 22న వేసినట్లు గుర్తించారు. ఇది 12వ శతాబ్దపు తెలుగన్నడ లిపిలో, కన్నడ భాషలో ఉంది. శాసనం ప్రకారం, కాలాబోలవిరనోలబ మల్లదేశారెడ్డి అనే అధికారి, కదిరాజ అనే పూజారి పాదాలను కడిగి, సింగణగదనకొలను అనే ప్రాంతంలో 3 మత్తరుల తడి భూమిని దానంగా ఇచ్చినట్లు స్పష్టంగా ఉంది. శాసన స్తంభంపై 'త్రిభువనమల్ల దేవ' అనే పేరు ఉండటంతో ఇది విక్రమాదిత్యుడి కాలం నాటిదని ధ్రువీకరించారు.శిలాఫలకం మరోవైపు 'రామేశ్వర పండిత', 'సూర్యగ్రహణం' అనే పదాలు ఉన్నప్పటికీ, ఆ భాగం కొంత శిథిలమైంది. శ్రీ నాయక అనే మరో అధికారి కూడా భూదానం చేసినట్లు ఇందులో రాశారు. శాసనం ఉన్న స్తంభం మధ్యలో విరిగిపోయి ఉంది. ఇదే ఆలయంలో కాకతీయ శైలిలో ఉన్న చదునైన పానవట్టం (శివలింగం కింది భాగం)తో కూడిన శివలింగం, చాళుక్యుల శైలి నంది, గణపతి విగ్రహాలు, 16వ శతాబ్దానికి చెందిన భక్త ఆంజనేయ విగ్రహం ఉండటం విశేషం. ఈ శాసనం తెలంగాణ ప్రాంతంలో కల్యాణి చాళుక్యుల పాలన, వారి కాలం నాటి భూదానాల సంప్రదాయాలకు బలమైన చారిత్రక సాక్ష్యంగా నిలుస్తుందని పరిశోధకులు తెలిపారు.

పంచాయతీ ఎన్నికలకు మోగిన నగారా..

తిరుపతి జిల్లాలో 2 విడతల్లో పంచాయతీ పోరు



తిరుపతి జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోంది. జిల్లాలోని 35 మండలాల పరిధిలో ఉన్న 777 సర్పంచ్ స్థానాలు, 7,210 వార్డు సభ్యుల స్థానాలకు రెండు విడతల్లో ఎన్నికలు నిర్వహించనున్నారు.జిల్లా వ్యాప్తంగా మొత్తం 807 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అయితే వివిధ కోర్టు కేసులు పెండింగ్‌లో ఉండటం వల్ల 30 పంచాయతీల్లో ప్రస్తుతానికి ఎన్నికలు నిర్వహించడం లేదని అధికారులు స్పష్టం చేశారు. మిగిలిన 777 పంచాయతీలకు పకడ్బందీగా ఎన్నికలు నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేశారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించేందుకు జిల్లా వ్యాప్తంగా మొత్తం 195 కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకారం.. మొదటి విడతలో భాగంగా 18 మండలాల్లోని 415 పంచాయతీలకు పోలింగ్ జరగనుంది. ఇందుకు సంబంధించి నవంబర్ 15న ఎన్నికల నోటీసు జారీ కానుండగా, నవంబర్ 17 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. వీటికి నవంబర్ 26న పోలింగ్ నిర్వహించనున్నారు. ఇక రెండో విడతలో మిగిలిన 17 మండలాల్లోని 362 పంచాయతీలకు నవంబర్ 29న పోలింగ్ జరగనుంది.ఆయా పోలింగ్ తేదీల్లోనే సాయంత్రం ఓట్ల లెక్కింపు చేపట్టి, వెంటనే ఫలితాలను ప్రకటిస్తామని అధికారులు తెలిపారు. ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా యంత్రాంగం పేర్కొంది.

అనంతపురం ఆసుపత్రిలో బెడ్ పైనుంచి కిందపడిన రాప్తాడు దాడి నిందితుడు



అనంతపురం జిల్లా రాప్తాడులో పదో తరగతి విద్యార్థినిపై ఎలక్ట్రిక్ చైన్‌సాతో దాడి చేసిన కేసులో నిందితుడు హేమంత్ (21) అనంతపురం సర్వజన ఆసుపత్రి (జీజీహెచ్)లో బెడ్ పైనుంచి కిందపడ్డాడు. వెంటనే అప్రమత్తమైన ఆసుపత్రి సిబ్బంది, అక్కడున్న పోలీసులు అతడిని పైకి లేపి బెడ్‌పై పడుకోబెట్టారు.ఈ ఘటన జరిగిన సమయంలో హేమంత్‌కు రక్తపోటు (బీపీ), పల్స్ రేటు గణనీయంగా పడిపోయాయి. తీవ్రమైన శ్వాస సమస్య తలెత్తడంతో వైద్యులు వెంటనే అతనికి ఆక్సిజన్ సపోర్ట్ అందించి అత్యవసర చికిత్స ప్రారంభించారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, నలుగురు వైద్యుల బృందం నిరంతరం అతడిని పర్యవేక్షిస్తోందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మల్లేశ్వరి స్పష్టం చేశారు.అక్టోబర్ 31న రాప్తాడు జిల్లా పరిషత్ హైస్కూల్ క్లాస్‌రూమ్‌లోకి చొరబడిన హేమంత్, గోపిక అనే విద్యార్థినిపై చైన్‌సాతో విచక్షణారహితంగా దాడి చేశాడు. అనంతరం తప్పించుకున్న అతడిని నవంబర్ 1 న ఆత్మకూరు అటవీ ప్రాంతంలో పోలీసులు పట్టుకునేందుకు ప్రయత్నించగా, సీఐపై దాడికి దిగాడు. దీంతో పోలీసులు జరిపిన కాల్పుల్లో హేమంత్ రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. రక్తప్రసరణ నిలిచిపోయి ఇన్ఫెక్షన్ సోకడంతో వైద్యులు అతని కుడి కాలును మోకాలి పైవరకు తొలగించాల్సి వచ్చింది. ఎడమ కాలుకు కూడా శస్త్రచికిత్స నిర్వహించారు.మరోవైపు, దాడిలో తీవ్రంగా గాయపడి కుడి చేయి కోల్పోయిన విద్యార్థిని గోపిక బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకుంటోంది. ప్రస్తుతం ఆమెను వెంటిలేటర్‌పై నుంచి తప్పించారు. ఈ కేసులో పోలీసుల కాల్పులు, నిందితుడికి అందుతున్న వైద్యం తదితర వివరాలపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇప్పటికే పోలీసులను ఆదేశించింది.

ప్రపంచంలోనే 5 సంపన్న నగరాలు ఇవే.. అన్ని సౌకర్యాలకు అనువైనవి..



ప్రపంచవ్యాప్తంగా అనేక నగరాలు ఉన్నాయి. వీటిలో కొన్ని పర్యాటక రంగంలో బెస్ట్, కొన్ని టెక్నాలజీలో బెస్ట్. అయితే చాల సిటీస్ మంచి జీవన వైవిద్యం కలిగి ఉన్నాయి. అలాగే ప్రపంచంలో సంపన్న నగరాలు కూడా ఉన్నాయి. అయితే ప్రపంచవ్యాప్తంగా అనేక మందికి విద్య, ఉద్యోగంతో పాటు అన్ని అనువైన సౌకర్యాల అందించే నగరాలు కొన్ని మాత్రమే ఉన్నాయి. వాటిలో టాప్ 5 నగరాలూ ఏంటి.? ఈ స్టోరీలో తెలుసుకుందామా.. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు. న్యూయార్క్ నగరం, యూనిట్ స్టేట్స్ అఫ్ అమెరికాలోని న్యూయార్క్ ఇప్పటికీ అగ్రస్థానంలో ఉంది. ఇది చాలా మంది బిలియనీర్లకు నిలయం. బలమైన ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, టెక్ మార్కెట్‌ను కలిగి ఉంది. ప్రపంచ దేశాల నుంచి చాలామంది ప్రజలు ఇక్కడికి జాబ్స్ చేయడానికి వస్తారు.టోక్యో, జపాన్: టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది. టోక్యో, టోక్యో ఆసియాలో బలమైన నగరంగా మిగిలిపోయింది, అనేక ధనిక కుటుంబాలు, కంపెనీలు ఇక్కడ ఉన్నాయి. ఇక్కడ పాత సంస్కృతి, కొత్త వ్యాపారం మిశ్రమంగా ఉన్నాయి. జపాన్ ఎప్పుడు టెక్నాలజీలో ప్రపంచదేశాల అన్నింటికంటే ముందే ఉంటుంది. శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా, సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది. శాన్ ఫ్రాన్సిస్కో బే ఏరియా సిలికాన్ వ్యాలీతో సహా బే ఏరియా ఇప్పటికీ గూగుల్, ఆపిల్, ఫేస్‌బుక్ వంటి టెక్ దిగ్గజాలకు కేంద్రంగా ఉంది. ఇక్కడ చాలా మంది టెక్, స్టార్టప్‌లలో పనిచేస్తున్నారు. ఈ ప్రాంతం లక్షాధికారులతో నిండి ఉంది. లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు. లండన్, లండన్ ఒక ప్రపంచ ఆర్థిక కేంద్రం. అనేక మంది సంపన్నులకు నిలయం. దీనికి బ్యాంకింగ్, ఫ్యాషన్, రియల్ ఎస్టేట్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఈ నగరం విద్యారంగానికి ప్రసిద్ధ చెందింది. భారత్ సహా అనేక దేశాల విద్యార్థులు ఈ సిటీకి చదువుకోవడానికి వెళ్తారు. సింగపూర్: సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు. సింగపూర్ సింగపూర్ ఆసియాలో ఒక పెద్ద ధన కేంద్రంగా మారింది. దాని తక్కువ పన్నులు, శుభ్రమైన వ్యవస్థ, బలమైన బ్యాంకింగ్ దీనిని ధనవంతులు, వ్యాపారాలకు అనువైనదిగా చేస్తాయి. తక్కువ పన్ను కారణం అనేక దేశాల ప్రజలు ఇక్కడకి పని కోసం వెళ్తుంటారు.

ఇంట్లో ఒక చిన్న నెమలి ఈకను పెట్టుకోండి.. మీ సంపద అమాంతం పెరుగుతుంది!



ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే... హిందూ మతంలో నెమలి ఈకను కూడా పవిత్రమైనదిగా భావిస్తారు.. ఎందుకంటే.. దేవతలకు నెమలి ఈకలు అంటే అత్యంత ప్రియమైనవిగా చెబుతుంటారు. లక్ష్మీదేవి, వినాయకుడు, కార్తికేయుడు, ఇంద్రుడు, శ్రీ కృష్ణుడికి నెమలి ఈకలు ఎంతో ఇష్టమని నమ్ముతారు.. ఇంట్లో నెమలి ఈకలు పెట్టవటం వల్ల ఇంటి అందాన్ని పెంచుతాయి. అయితే, చాలా మంది నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవచ్చా? లేదా అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వాస్తు, జ్యోతిశాస్త్ర ప్రకారం ఇంట్లో నెమలి ఈకలు ఉంటే ఏమౌతుందో తెలుసా..? వాస్తు నిపుణులు ఏం చెబుతున్నారంటే చాలా మంది తమ ఇళ్లల్లో అందం కోసం నెమలి ఈకలను ఏర్పాటు చేసుకుంటూ ఉంటారు. అయితే, నెమలి ఈకలు ఇంట్లో ఉంచుకోవడం వల్ల ఆ ఇంటకి ఎంతో మంచిదని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు.. నెమలి ఈకలు ఇంట్లో ఉండడం వల్ల బోలెడు ప్రయోజనాలు పొందవచ్చంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు. దీనిలో ఎంతో శక్తివంతమైన దైవిక గుణాలు ఉంటాయని చెబుతున్నారు. నెమలి ఈకలు ఇంట్లో పెట్టుకోవడం వల్ల ప్రశాంతమైన వాతావరణం ఏర్పడుతుందని, ఇంట్లోని నెగటివ్ ఎనర్జీని దూరం చేస్తాయంటున్నారు జ్యోతిష్యశాస్త్ర నిపుణులు వాస్తు ప్రకారం, ఇంట్లోని వాస్తు లోపాలను వదిలించుకోవడానికి నెమలి ఈకలను తెల్లటి దారంతో కట్టి ఇంటి ఈశాన్య దిశలో ఉంచాలని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. నెమల ఈకను ఇంట్లో గుమ్మంకు ముందు హల్ లో ఎత్తులో పెట్టాలి. నెమలి ఈక కు ప్రతిరోజు సాంబ్రాణి పొగతో ధూపం వేయాలి. దీనిలో నెగెటివ్ ఎనర్జీని తొలగించే గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇంట్లో డబ్బు దాచుకునే చోట నెమలి ఈకలను దాచుకోవటం వల్ల ఆర్థిక శ్రేయస్సు మెరుగుపడుతుంది. అలాగే ఇంట్లో సంపద, సంతోషకర వాతావరణాన్ని సృష్టిస్తాయని, మంచి విజయ అవకాశాలను కలిగిస్తుందని జ్యోతిష్యశాస్త్ర నిపుణులు.

పురుగులున్నాయని ఈ పండును పడేస్తున్నారా.. అయితే పెద్ద తప్పు చేసినట్లే.. లభాలు తెలిస్తే..









మేడిపండు.. ఈ పండు గురించి దాదాపు అందరికీ తెలుసు. ఎలాగంటే.. మేడిపండు చూడు..మేలమై ఉండును..పొట్ట విప్పి చూడు పురుగులుండును..అనే వేమన శతకం అందరూ చదివే ఉంటారు. ఈ పండు చూసేందుకు అచ్చం అంజీర పండులాగే ఉంటుంది. కానీ, మేడిపండును విప్పి తినకూడదు. ఎందుకంటే మేడిపండులో పురుగులు ఉంటాయి. కానీ, మేడిపండును ఒక సూపర్ ఫుడ్ అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. మేడి పండు తినడం వల్ల బోలెడన్నీ ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంటున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. మేడిపండు..దీని హైబ్రిడ్ రకాలను అత్తిపండు, అంజీర అంటారు. మేడిపండు చూడడానికి గుంద్రంగా ఉంటుంది. పచ్చగా ఉన్నప్పుడు కాస్త పుల్లగా, చేదుగా ఉండే మేడి పండు పండిన తరువాత పసుపు రంగులోకి మారుతుంది. అప్పుడు రుచి కూడా తియ్యగా ఉంటుంది. అయితే, నాటు పండయిన మేడిపండ్లలో పురుగులు ఉంటాయి. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లు, ఆకులు, బెరడు, వేర్లు ఔషధ సంపదగా పరిగణిస్తారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. కరోనా అనంతరం ప్రజలు మేడిపండును దాని కాండం, ఆకులు, పండ్లను విస్తృతంగా వినియోగించారు. దీని పండ్లు, ఆకులు, బెరడులు అంటువ్యాధులతో పోరాడే గొప్ప శక్తిని కలిగి ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.అయినప్పటికీ మేడిపండులో విటమిన్లు, ఖనిజాలు, ఫైబర్ చాలా ఎక్కువగా ఉంటాయి. రక్తహీనత ఉన్నవారికి చాలా మంచిది. జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. బరువు తగ్గడానికి సహాయపడుతుంది. పచ్చి పండ్లకు మధుమేహాన్ని దూరం చేసే శక్తి ఉంది. కడుపు నొప్పి విషయంలో నాలుగు పండిన మేడి పండ్లు తినడం వల్ల మంచి ఫలితం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అయినప్పటికీ మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడిపండులో పురుగులు ఉండడం సర్వసాధారణం. అయితే కొన్ని రకాల పురుగులే ఆరోగ్యానికి హాని కలిగిస్తాయి. అనేక పోషక విలువలు గల ఈ మేడిపండు తినేటప్పుడు జాగ్రత్తగా పురుగులు తీసి తినండి. అంతేగానీ, ఆరోగ్య ప్రయోజనాలు పుష్కలంగా ఉన్న ఈ పండు తినడం మానకూడదని నిపుణులు చెబుతున్నారు. మేడి పండ్లలో మంచి మొత్తంలో మెగ్నీషియం ఉంటుంది.మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది. మేడి పండ్లు తినటం వల్ల అద్భుతమైన శక్తి లభిస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీటిని తరచూ తినటం వల్ల వయసు పైబడిన లక్షణాలు బయటపడకుండా ఉంటాయి. వృద్ధాప్య సంకేతాలను దూరం చేస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు నొప్పి, మంట, విరేచనాలను నయం చేయడానికి కూడా మేడిపండ్లు మంచి మందులా పనిచేస్తుంది.

ఆయుర్వేద అమృతం తిప్పతీగ..! ఈ జ్యూస్ ఎవరు తాగితే మంచిదంటే..





గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. గిలోయ్.. దీనినే తిప్పతీగ అని పిలుస్తారు.. ఆయుర్వేదంలో తిప్పతీగను అమృతంతో సమానమైనదిగా భావిస్తారు. ఇది శతాబ్దాలుగా వివిధ ఆరోగ్య సమస్యలకు అద్భుతమైన ఔషధంగా ఉపయోగించబడుతోంది. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనిని 15 రోజులు క్రమం తప్పకుండా తీసుకుంటే.. మీ శరీరంలో జరిగే మార్పులను మీరు ఊహించలేరు. ఇది యాంటీఆక్సిడెంట్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీ మైక్రోబియల్, ఇమ్యునోమోడ్యులేటరీ వంటి అనేక ఔషధ గుణాలను కలిగి ఉంది. ఈ లక్షణాల కారణంగా, జ్వరం, జలుబు, దగ్గు, మధుమేహం, కీళ్ల నొప్పులు, చర్మ వ్యాధులు వంటి వివిధ ఆరోగ్య సమస్యలను తరిమికొడుతుంది. అయితే, ఈ తిప్పతీగ జ్యూస్ ఎవరికి ఎక్కువ మేలు చేస్తుందో ఇక్కడ తెలుసుకుందాం.. ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగటం వల్ల అద్భుతమైన ప్రయోజనాలను పొందవచ్చు అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ప్రతిరోజూ ఖాళీ కడుపుతో గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల రోగనిరోధక శక్తి బలపడుతుంది. డయాబెటిక్ రోగులకు తిప్పతీగ రసం ఒక వరం లాంటిది. కడుపు సంబంధిత సమస్యల నుండి బయటపడటానికి, మీరు ప్రతిరోజూ గిలోయ్ రసం తాగాలి. అంతేకాదు..చర్మంపై ముడతలు, ఫైన్ లైన్స్ సమస్య నుండి బయటపడవచ్చు.గిలోయ్ ఆకులను జ్యూస్ చేసి కొద్దిగా తేనె కలిపి తాగవచ్చు. లేదా గోరు వెచ్చని నీటిలో గిలోయ్ పౌడర్ కలుపుకుని తాగవచ్చు. గిలోయ్ జ్యూస్ తాగడం వల్ల హార్మోన్ లెవెల్స్ బ్యాలెన్స్ చేయవచ్చు. ఆయుర్వేదంలో గిలోయ్ జ్యూస్ చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యను నియంత్రించేందుకు అద్భుతంగా పనిచేస్తుంది. పీసీఓఎస్ సమస్యకు ఆయుర్వేదంలో మంచి చికిత్స ఉంది. గిలోయ్ జ్యూస్ ఇందుకు చాలా దోహదపడుతుంది. పీసీఓడీ, పీసీఓఎస్ ప్రభావం గర్భిణీ మహిళలపై పడుతుంది. జీవనశైలిలో మార్పు తీసుకొస్తే నియంత్రించవచ్చు.ముఖ్యంగా 16-35 ఏళ్ల మహిళలపై ప్రభావం ఎక్కువగా ఉంటుంది. ఓవరీలో క్రాంప్స్ కారణంగా ఈ సమస్య ఉత్పన్నమౌతుంది. ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలు పీసీఓడీ, పీసీఓఎస్ సమస్యను ఎదుర్కొంటుంటారు. తిప్పతీగ శరీర రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇది వ్యాధులతో పోరాడటానికి సహాయపడుతుంది. జ్వరానికి మేలు చేస్తుంది. జ్వరం, దగ్గు, జలుబును త్వరగా తగ్గేలా చేస్తుంది. తిప్పతీగ జీర్ణవ్యవస్థను మెం గపరుస్తుంది. మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యల నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. అంతేకాదు..తిప్పతీగ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. తిప్పతీగ రసం శరీరం నుండి విషాన్ని కూడా తొలగిస్తుంది.

మీకూ చీటికిమాటికి పట్టరాని కోపం వస్తుందా? కోపాన్ని చిటికెలో మాయం చేసే టిప్స్ ఇవే..

కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది.. ఒక్కోసారి చిరాకు ఎక్కువగా ఉంటుంది. దీంతో కోపం ముక్కుపైకి వచ్చి తిష్టవేస్తుంది. ఇలా కోపంగా ఉన్నప్పుడు మనం చేసే తప్పులు మళ్ళీ ఎప్పటికీ సరిదిద్దుకోలేని విధంగా డ్యామేజ్ చేస్తాయి. అందుకే ఎక్కువగా కోపం తెచ్చుకోవద్దని పెద్దలు అంటుంటారు. అయినప్పటికీ, చాలా మందికి చిన్న విషయాలకు కూడా కోపం వస్తుంది. కోపంతో అయినవాళ్లపై అరుస్తుంటారు. ఈ రకమైన కోపం చాలా ప్రమాదకరమైనది. అది శాంతిని నాశనం చేస్తుంది. సంబంధాలను కూడా విచ్ఛిన్నం చేస్తుంది. మీరు కూడా అందరిపై ఒకే విధంగా కోపంగా ఉంటారా? ఈ కోపాన్ని ఎలా నియంత్రించుకోవాలా అని ఆలోచిస్తున్నారా? ఈ చిట్కాలు పాటించండి..

కోపాన్ని నియంత్రించుకోవడానికి చిట్కాలు

లోతైన శ్వాస తీసుకోవాలి

కోపాన్ని నియంత్రించడానికి సరళమైన, అత్యంత ప్రభావవంతమైన మార్గం లోతైన శ్వాస తీసుకోవడం. మనం కోపంగా ఉన్నప్పుడు మన శ్వాస వేగం అవుతుంది. ఇది శరీరంలో ఒత్తిడిని మరింత పెంచుతుంది. ఇది మరింత కోపానికి దారితీస్తుంది. కాబట్టి మీరు కోపంగా ఉన్నప్పుడు, ముక్కు ద్వారా లోతైన శ్వాస తీసుకోండి. తర్వాత మీ నోటి ద్వారా నెమ్మదిగా గాలిని వదిలివేయండి. ఇలా చేయడం వల్ల మెదడుకు ఆక్సిజన్ అందుతుంది. దీనివల్ల కోపం వెంటనే తగ్గుతుంది.

చల్లటి నీరు తాగాలి

కోపాన్ని నియంత్రించడానికి మరొక ప్రభావవంతమైన మార్గం చల్లని నీరు తాగడం. కోపం వచ్చినప్పుడు ఒక గ్లాసు చల్లటి నీరు తాగాలి. చల్లటి నీరు శరీర ఉష్ణోగ్రతను, మనస్సును చల్లబరుస్తుంది. అలాగే కోపాన్ని కూడా చల్లబరుస్తుంది.



హిందీ సప్లిమెంటరీ పరీక్షకు ఒకేఒక్కడు.. ఇన్విజిలేటర్లేమో ముగ్గురు!

మౌనంగా ఉండాలి

కొంతమంది కోపంగా ఉన్నప్పుడు కోపంతో ఏదో ఒకటి మాట్లాడతారు. ఇలా చేయడం వల్ల అయిన వారితో ఉన్న మంచి సంబంధాలు దెబ్బతింటాయి. కాబట్టి కోపంలో తప్పుగా మాట్లాడటం కంటే కోపంగా ఉన్నప్పుడు మౌనంగా ఉండటం మంచిది. కాబట్టి మీకు కోపం వచ్చినప్పుడల్లా మౌనంగా ఉండటం అలవాటు చేసుకోండి. మౌనం మనసును ప్రశాంతపరుస్తుంది.

అక్కడి నుంచి వెళ్లిపోవాలి

మీరు చాలా కోపంగా ఉంటే ముందుగా లేచి ఆ ప్రదేశం నుంచి వెళ్లిపోండి. ఎందుకంటే అక్కడ ఉండటం వల్ల కోపం పెరుగుతుంది. కాబట్టి లేచి వెళ్ళిపోవాలి. ఇలా స్థలాలను మార్చడం వల్ల మనసు ప్రశాంతంగా ఉంటుంది. దీని ద్వారా, మీ కోపం కూడా చల్లబడుతుంది.

మొబైల్ చూడండి

మీరు మీ మొబైల్ చూడటం ద్వారా కూడా మీ కోపాన్ని నియంత్రించుకోవచ్చు. కోపం తగ్గించుకోవడానికి మీ మొబైల్‌లో ఫన్నీ వీడియోలు చూడండి. ఇది కోపాన్ని తగ్గిస్తుంది. మనస్సును తేలికపరిచి, ప్రశాంతపరుస్తుంది.

ఇష్టమైన సంగీతాన్ని వినాలి

కోపాన్ని నియంత్రించుకోవడానికి మరో గొప్ప మార్గం మీకు ఇష్టమైన పాటలను వినడం. ఈ సమయంలో సంగీతం వినడం చాలా మంచి మార్గం. ఇది మీ మనసును ప్రశాంతపరుస్తుంది. మానసిక స్థితిని కూడా మెరుగుపరుస్తుంది.

రాత్రిపూట కనిపించే రక్తపోటు లక్షణాలు ఇవే.. వీటిని లైట్ తీసుకోకండి..!

రక్తపోటు అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. ఇది చాలా మందికి ఉన్న సమస్య. రక్తం బలంగా గుండె నుంచి బరువుగా నాళాల్లోకి పుంజుకోవడాన్ని రక్తపోటు అంటారు. రక్తపోటు పెరిగిపోతే గుండెపోటు, మెదడు రక్తస్రావం (బ్రెయిన్ స్ట్రోక్), మూత్రపిండ సమస్యలు వంటి తీవ్రమైన వ్యాధులు రావచ్చు. అందుకే రక్తపోటు పెరుగుదలకు సంబంధించిన కొన్ని ముఖ్య లక్షణాలు ఉంటాయి. అవి మీకు రాత్రిపూట కనిపిస్తే జాగ్రత్తగా ఉండాలి. ఆ లక్షణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి నిద్రపోవడంలో ఇబ్బంది పడటం అనేది చాలా సాధారణమైన విషయం కాదు. నిద్ర తీసుకోవడం చాలా అవసరం. రక్తపోటు పెరిగినప్పుడు శరీరంలో ఒత్తిడి ఎక్కువగా ఉండి.. మనస్సు ప్రశాంతంగా ఉండదు. దాంతో నిద్రలో అంతరాయం కలుగుతుంది. రాత్రిపూట కనీసం 6 నుంచి 7 గంటలు నిద్ర పొందడం అవసరం. మీరు తరచుగా నిద్రలేమితో బాధపడితే.. అది రక్తపోటు పెరుగుతున్న సంకేతం కావచ్చు. రాత్రి సమయంలో తలనొప్పి ఎక్కువగా రావడం గమనించారా..? ఇది కేవలం సాధారణ తలనొప్పి కాదు.. అది తీవ్రమైన రక్తపోటు కారణంగా వస్తుండవచ్చు. తలనొప్పి చాలా తీవ్రమైనదైతే అది రక్తనాళాల్లో ఒత్తిడి ఎక్కువై గుండెకు, మెదడుకు హానికరమవుతుందని సూచిస్తుంది. ప్రతి రోజూ ఇది ఎదురవుతుంటే తప్పకుండా వైద్యుడి సలహా తీసుకోవాలి. రాత్రిపూట చేతులు లేదా కాళ్లలో మంటగా ఉండటం, బిగుసుకుపోయినట్టు అనిపించడం కూడా రక్తపోటు పెరిగినప్పుడు కనిపించే లక్షణాలుగా ఉండొచ్చు. ఇది శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరగకపోవడం వల్ల కలగవచ్చు. చర్మంలో మార్పులు కనిపించినా వాటిని నిర్లక్ష్యం చేయకూడదు. జీవితంలో ఒత్తిడి అనేది సాధారణమే. కానీ అది ఎక్కువగా ఉంటే సమస్య. రాత్రిపూట ప్రశాంతంగా ఉండలేకపోవడం, మానసికంగా ఆందోళన చెందడం అలవాటు అయితే రక్తపోటు పెరిగే అవకాశం ఎక్కువ. ఒత్తిడి అధికంగా ఉంటే రక్తపోటు పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపైనా ప్రభావం చూపిస్తుంది. మీరు ఎక్కువసేపు కుర్చీలో కూర్చొని ఉన్నా లేదా శరీరం కదలకుండా చాలా సేపు గడిపినా పాదాల్లో వాపు రావడం సహజమే. కానీ ఈ వాపు రాత్రి పూట ఎక్కువగా కనిపిస్తే అది రక్తపోటు కారణంగా ఉండే అవకాశముంది. రక్తప్రసరణ బాగా జరగకపోవడం వల్ల శరీరానికి అవసరమైన రక్తం సరిగ్గా చేరక వాపు వస్తుంది. ఈ లక్షణాన్ని నిర్లక్ష్యం చేయకూడదు. ఈ లక్షణాలు కనిపించినప్పుడు వాటిని చిన్నవిగా తీసుకోవడం కాదు. తప్పకుండా డాక్టర్ ను కలిసి చూపించాలి.

ఉద్యోగులకు గుడ్ న్యూస్.. కనీస పింఛన్ రూ.1000 నుంచి రూ.3000 లకు పెంపు..!

పీఎఫ్ చందాదారులకు ఈపీఎఫ్ఓ గుడ్ న్యూస్ చెప్పే అవకాశం. ఎంప్లాయి పెన్షన్ స్కీమ్ కింద ఇచ్చే కనీస పెన్షన్ పెరిగే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం కనీస పింఛన్ రూ.1000 గా ఉంది. అయితే ఈ కనీస పెన్షన్ ను పెంచాలని ఏళ్ల నుంచి డిమాండ్ చేస్తున్నారు. తాజాగా దీనిపై ఈపీఎఫ్ఓ సంస్థ ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. కనీస పింఛనును రూ.3 వేలకు పెంచేందుకు ఆ సంస్థ ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. కనీస పెన్షన్ రూ.3000 ఇచ్చేందుకు కేంద్ర ఒకే చెప్పినట్లు వార్తలు వస్తున్నాయి. ఇందుకు సంబంధించి కేంద్ర ఆర్థిక శాఖతో కార్మిక శాఖ చర్చించి ఒక నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. నవంబర్ 19న ఈపీఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ భేటీ జరగనుంది. ఈ సమావేశంలో ప్రత్యేక ఎజెండాగా కనీస పింఛన్ విషయం గురించి చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం దేశంలో 81.48 లక్షల ఎంప్లాయి పెన్షన్ స్కీమ్ పెన్షన్ దారులు ఉన్నారు. ఇందులో సుమార్ 73.55 లక్షల మందికి రూ.3 వేల లోపు పింఛన్ తీసుకుంటున్నారు. కనీస పింఛన్ రూ.3 వేలకు పెంచిదే వీరందరికి లబ్ధి చేకూరనుంది. కాగా సెప్టెంబర్ ఈపీఎఫ్ఓ సంస్థ కనీస జీతాన్ని రూ.15 వేల నుంచి రూ.15 వేలకు పెంచింది. దీంతో పీఎఫ్ చందా పెరిగింది. ఇప్పుడు కనీస పెన్షన్ గురించి కూడా ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. మీ జీతంలో పీఎఫ్ ఎంత కట్ అవుతుంది.. అందులో పెన్షన్‌కు ఎంత వెళ్తుంది..! 2014లో ఈపీఎఫ్ఓ కనీస వేతన పరిమితిని రూ.6,500 నుంచి రూ.15 వేలకు పెంచింది. అప్పుడు కూడా కనీస పింఛనును రూ.1000 చేసింది. 2014 కు ముందు చాలా మందికి రూ.1000 లోపు పింఛన్ ఉండేది. పెరిగిన ద్రవ్యోల్బణం దృష్టిలో ఉంచుకుని కనీస పింఛన్ ను రూ. 5000 చేయాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. అయితే కేంద్రం మాత్రం రూ.3000 కనీస పింఛన్ ఇచ్చే విధంగా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే పీఎఫ్ చందాదారులకు అందరికి పింఛన్ వస్తుందా సందేహాలు ఉన్నాయి.



ఈపీఎఫ్ఓ నిబంధనల ప్రకారం పీఎఫ్ చందా కంట్రీబ్యూషన్ కనీసం 10 సంవత్సరాలు ఉండాలి. వారే పింఛన్ తీసుకునేందుకు అర్హత సాధిస్తారు. 10 సంవత్సరాలు పీఎఫ్ సర్వీస్ లేకుంటే వారు పెన్షన్ కు అనర్హులు. పెన్షన్ కు అర్హత సాధించిన వారికి 58 ఏళ్ల ఈపీఎస్ పింఛన్ వస్తుంది. ఈ పింఛన్ అనేది మీ ఈపీఎస్ ఖాతాలో జమైన మొత్తంపై ఆధారపడి ఉంటుంది. ఒక వేళ 10 ఏళ్ల కంటే పీఎఫ్ సర్వీస్ తక్కువగా ఉండి.. వారు ఉద్యోగం మానేస్తే వారు పీఎఫ్ మొత్తం, పింఛన్ జమైన మొత్తాన్ని విత్ డ్రా చేసుకోవచ్చు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఎస్బీఐ నుంచి అదిరిపోయే పథకం.. రూ.5 లక్షల పెట్టుబడిపై వడ్డీ ఎంతంటే..!

చాలా మంది ఉద్యోగులు రిటైర్డ్ మెంట్ తర్వాత ఆనందంగా జీవితం గడపాలని చూస్తారు. వారికి రిటైర్డ్ మెంట్ తర్వాత పెద్ద మొత్తంలో డబ్బులు వస్తాయి. ఆ డబ్బులు వారు కచ్చితమైన, సురక్షితమైన రాబడి వచ్చే పథకాల్లో పెట్టుబడి పెట్టడానికి మొగ్గు చూపుతారు. అలాంటి వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం సరిపోతుంది. వివిధ బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్లై రకరకాల వడ్డీ రేట్లను ఆఫర్ చేస్తున్నాయి. పెద్ద బ్యాంకుల్లో పెట్టుబడి పెట్టాలనుకునేవారికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఒక ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాన్ని కొనసాగిస్తోంది. అదే అమృత్ వృద్ధి పథకం. ఈ ప్రత్యేక పెట్టుబడి కాలపరిమితి 444 రోజులు, అంటే 14.5 నెలలు ఉంటుంది. ఈ పథకంలో సాధారణ పౌరులకు 6.45 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.95 శాతం, 80 ఏళ్లు పైబడిన సూపర్ సీనియర్ సిటిజన్లకు 7.05% వార్షిక వడ్డీని చెల్లిస్తోంది. ఈ పథకం హామీతో కూడిన రాబడి ఇస్తోంది. అంతాకేకాకుండా 444 రోజులు పూర్తికాకముందే మీకు డబ్బు అవసరమైతే మీరు మీ గడువుకు ముందే మూసివేయవచ్చు. అయితే బ్యాంకు నిబంధనల ప్రకారం దీనికి జరిమానాలు విధిస్తారు. రూ.5 లక్షల వరకు ఉన్న డిపాజిట్లపై 0.50% జరిమానా, రూ.5 లక్షల నుంచి రూ.3 కోట్ల మధ్య ఉన్న డిపాజిట్లపై 1 శాతం ఫైన్ విధిస్తారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన 7 రోజులలోపు ఖీణని మూసివేస్తే వడ్డీ చెల్లించరు. బ్యాంకు ఉద్యోగులు, పెన్షనర్లకు ఎఫ్డీని గడువుకు ముందే మూసివేసినందుకు విధించే జరిమానా నుంచి మినహాయింపు ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ దారులకు గుడ్ న్యూస్ చెప్పిన బ్యాంక్ ఆఫ్ ఇండియా.. వడ్డీ రేట్లు పెంపు..! ఈ పథకంలో పెట్టుబడి పెట్టడానికి బ్యాంకు వెళ్లాల్సిన అవసరం లేదు. అర్హులైన కస్టమర్లు యాప్ ద్వారా లేదా అధికారిక ఇంటర్నెట్ బ్యాంకింగ్ సేవను ఉపయోగించి అమృత్ వృద్ధి పథకం కింద తెరవవచ్చు. ఇందులో రూ.5 లక్షలు పెట్టుబడి పెడితే సాధారణ పౌరులకు 40,472 వడ్డీతో కలిపి మొత్తం 5,40,472 వస్తాయి. సీనియర్ సిటిజన్లకు 6.95 శాతం వడ్డీ చెల్లిస్తారు కాబట్టి వారికి వచ్చే మొత్తం ఎక్కువగా ఉంటుంది. ఎస్బీఐలో ఇదే పథకం కాకుండా వివిధ కాలపరిమితుల ఎఫ్డీలు ఉన్నాయి. సాధారణ ఖీణ కాలపరిమితులలో రెండు నుంచి మూడు సంవత్సరాల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై ప్రస్తుతం అత్యధికంగాసాధారణ కస్టమర్లకు 6.40 శాతం, సీనియర్ సిటిజన్లకు 6.90 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది. 7-45 రోజుల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 3.05 శాతం, 46-179 రోజుల కాలపరిమితిపై 4.90 శాతం, 180-210 రోజుల డిపాజిట్లపై 5.65 శాతం, 211 రోజుల నుంచి ఏడాది లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 5.90 శాతం వడ్డీని అందిస్తోంది. ఒకటి నుండి రెండు సంవత్సరాల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 6.25



శాతం వడ్డీ లభిస్తుండగా, మూడు నుంచి ఐదు సంవత్సరాల కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై 6.30% వడ్డీ లభిస్తుంది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

అదరగొడుతున్న ఫార్మా మల్టిబ్యాగర్ స్టాక్ ఇదే..!

ఫార్మాస్యూటికల్ కంపెనీ సాయి లైఫ్ సైన్సెస్ షేర్లు సోమవారం ఇంట్రాడే ట్రేడింగ్‌లో దాదాపు 9 శాతం పెరిగి రూ.1,897.30 వద్ద ఆల్-టైమ్ గరిష్ట స్థాయిని తాకాయి. సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి బలమైన పనితీరు కనబరచడంతో స్టాక్ లో కొనుగోళ్లు పెరిగాయి. ఎన్ఎస్ఈ లో ఈ షేరు స్వల్పంగా తగ్గి రూ.1,738.80 వద్ద ప్రారంభమైనప్పటికీ వెంటనే పుంజుకుని లాభాల్లోకి వచ్చింది. ఆ తర్వాత కొంత లాభాలను కోల్పోయినప్పటికీ సానుకూల ధోరణిలోనే కొనసాగింది. ఉదయం 11 గంటల సమయానికి ఈ షేరు 4.7 శాతం లాభంతో రూ.1,825.90 వద్ద ట్రేడవుతోంది. ఈ పెరుగుదలతో, ఎన్ఎస్ఈలో అత్యధిక విలువతో ట్రేడైన షేర్లలో ఒకటిగా సాయి లైఫ్ సైన్సెస్ నిలిచింది. ఎన్ఎస్ఈ డేటా ప్రకారం దాదాపు 65 లక్షల షేర్లు చేతులు మారగా వీటి విలువ రూ.1,197.23 కోట్లుగా ఉంది. మార్కెట్ ఒత్తిడిలో ఉన్నప్పటికీ 2026లో దలాల్ స్ట్రీట్‌లో 'మల్టీబ్యాగర్' స్టాక్‌గా సాయి లైఫ్ సైన్సెస్ అవతరించింది. ఎన్ఎస్ఈ గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఇప్పటివరకు ఈ ఫార్మా షేరు 105 శాతం లాభపడగా, ఇదే కాలంలో నిఫ్టీ 50 సూచీ 5 శాతం క్షీణించింది. గత ఏడాది కాలంలో ఈ షేరు 112 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం సెప్టెంబర్ త్రైమాసికంలో సాయి లైఫ్ సైన్సెస్ ఏకీకృత నికర లాభం గత ఏడాదితో పోలిస్తే 17 శాతం పెరిగి రూ.98 కోట్లకు చేరుకుంది. గత ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో కంపెనీ రూ.84 కోట్ల లాభాన్ని ఆర్జించింది. లాభాలతో ప్రారంభమై క్షణాల్లో కుప్పకూలిన స్టాక్ మార్కెట్.. కారణం ఏంటంటే.27లో



కంపెనీ ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 23 శాతం వృద్ధితో రూ.659 కోట్లకు చేరుకుంది. సమీక్షా కాలంలో ఎబిట్డా 20 శాతం పెరిగి రూ.187 కోట్లకు చేరుకోగా గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది రూ.156 కోట్లుగా నమోదైంది. ఆదాయం ఆధారంగా ఈ త్రైమాసికంలో ఎబిట్డా మార్జిన్ గత ఏడాది ఇదే కాలంలోని 29 శాతం నుంచి 28 శాతానికి తగ్గింది.27 మొదటి ఆరు నెలల కాలానికి తమ క్యాపెక్స్ వ్యయం రూ.621 కోట్లుగా ఉందని కంపెనీ తెలిపింది. రూ.1,100 నుంచి రూ.1,300 కోట్ల మొత్తం క్యాపెక్స్ అంచనాకు అనుగుణంగానే ఇది కొనసాగుతోంది. గత త్రైమాసికంలో చేర్చుకున్న మొట్టమొదటి ఎండ్-టు-ఎండ్ ఇంటిగ్రేటెడ్ సహకారంతో కార్యకలాపాలను ప్రారంభించినట్లు కూడా కంపెనీ ప్రకటించింది. సాయి లైఫ్ సైన్సెస్ సీఆర్ఓ, సీడీఎంఓ వ్యాపారాలలో బలమైన పనితీరు, పటిష్టమైన ఆదాయాల పంపిణీ, ప్రపంచ ఫార్మా అవుట్‌సోర్సింగ్ అవకాశాన్ని అందిపుచ్చుకునే దాని సామర్థ్యంపై పెరుగుతున్న విశ్వాసం కారణంగా దాని రేటింగ్ గణనీయంగా పెరిగిందని ఎస్బీఐ సెక్యూరిటీస్ పేర్కొంది. 1999లో స్థాపించిన సాయి లైఫ్ సైన్సెస్ కాలక్రమేణా కాంట్రాక్ట్ రీసెర్చ్, డెవలప్‌మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ గా రూపాంతరం చెందింది. ఈ కంపెనీకి హైదరాబాద్, బీదర్, మాంచెస్టర్, బోస్టన్‌లలో తయారీ కేంద్రాలు ఉన్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

షేర్ మార్కెట్ ఇన్వెస్టర్లకు అలర్ట్.. నేడు స్టాక్ మార్కెట్ సెలవు

ట్రేడింగ్ తిరిగి ఎప్పుడంటే..

దీపావళి-బలిప్రతిపద పండుగ సందర్భంగా 2026 నవంబర్ 10 మంగళవారం నాడు భారత స్టాక్ మార్కెట్లకు సెలవు ప్రకటించారు. దేశీయ ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ లలో ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్స్, సెక్యూరిటీస్ లెండింగ్ అండ్ బారోయింగ్ విభాగాలలో ట్రేడింగ్ పూర్తిగా నిలిపివేయబడింది. అలాగే కమోడిటీ డెరివేటివ్స్ విభాగంలో ఉదయం పూట ట్రేడింగ్ నిలిపివేయబడినప్పటికీ.. సాయంత్రం 5 గంటల నుండి సాయంత్రం సెషన్‌లో ట్రేడింగ్ యథావిధిగా తిరిగి ప్రారంభమవుతుంది. వారాంతపు సెలవులు మినహా, 2026 ఎన్ఎస్ఈ, బీఎస్ఈ క్యాలెండర్ల ప్రకారం నవంబర్ 24 మంగళవారం నాడు శ్రీ గురు నానక్ దేవ్ జయంతి సందర్భంగా, డిసెంబర్ 25 శుక్రవారం నాడు క్రిస్మస్ సందర్భంగా మార్కెట్లు మూసివేయబడనున్నాయి. సెలవు అనంతరం తదుపరి సాధారణ ట్రేడింగ్ సెషన్ 2026 నవంబర్ 11 బుధవారం ఉదయం 9:15 గంటలకు తిరిగి ప్రారంభం కానుంది. దీనికి ముందు నవంబర్ 9 సోమవారం నాడు జరిగిన మార్కెట్ ప్రారంభంలో తీవ్ర నష్టాలు నమోదైనప్పటికీ, చివరికి కనిష్ట స్థాయిల నుండి కోలుకుని ప్రధాన సూచీలు స్వల్ప లాభాలతో ముగిశాయి. 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 107.25 పాయింట్లు లేదా 0.13% పెరిగి 81,106.65 వద్ద స్థిరపడగా, ఇంట్రాడేలో ఇది 340.01 పాయింట్లు పెరిగి 81,339.41 గరిష్టాన్ని తాకింది. 50 షేర్ల ఎన్ఎస్ఈ నిఫ్టీ 58.25 పాయింట్లు లేదా 0.23% లాభపడి 25,044.65 వద్ద ముగిసింది. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. లాభాలతో ముగిసిన షేర్ మార్కెట్.. అయినా ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. రంగాల వారీగా పీఎస్‌యూ బ్యాంక్ సూచీ ఏకంగా 3.65% పెరిగి అత్యుత్తమ పనితీరు కనబరిచింది. బ్యాంక్ నిఫ్టీ, ఫార్మా రంగాలు లాభపడగా, ఐటీ సూచీ 1.22%, మెటల్ సూచీ 0.46% చొప్పున క్షీణించాయి. విస్తృత మార్కెట్‌లో మిడ్‌క్యాప్ 0.29%, స్మాల్‌క్యాప్ 0.10% లాభపడినప్పటికీ, బీఎస్ఈలో 2,316 స్టాకులు నష్టపోగా 1,922 షేర్లు మాత్రమే లాభాల్లో ముగిశాయి. కాగా ఆదివారం జరిగిన ప్రత్యేక ముహూర్త ట్రేడింగ్‌లో సూచీలు నష్టాలతో ముగియడం తొమ్మిదేళ్లలో ఇదే తొలిసారి కావడం గమనార్హం. గతంలో 2017లో సెన్సెక్స్ 0.6% క్షీణించగా, 2016లోనూ స్వల్పంగా నష్టపోయింది. ముహూర్త ట్రేడింగ్‌కు ముందు గత వారం స్టాక్



మార్కెట్లు బలమైన ర్యాలీని చూశాయి. సెన్సెక్స్ 6,569 పాయింట్లు పెరగగా, నిఫ్టీ దాదాపు 9% లాభపడింది. ఫలితంగా బీఎస్ఈ నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ క్యాప్ రూ.29 లక్షల కోట్లు పెరిగి 500 లక్షల కోట్ల మైలురాయిని దాటింది. నవంబర్ నెలలో విదేశీ ఇన్వెస్టర్లు ఇప్పటివరకు ₹4.1 బిలియన్లకు పైగా భారత ఈక్విటీలలో పెట్టుబడులు పెట్టడం మార్కెట్‌కు మద్దతుగా నిలిచింది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్‌కు ₹98 వద్ద ఉండటం, పశ్చిమ ఆసియా ఉద్రిక్తతలు తగ్గడం కొంత ఊరటనిచ్చినా, అంతర్జాతీయ టెక్ స్టాక్స్ బలహీనత అప్రమత్తతను సూచిస్తోంది. నిపుణుల విశ్లేషణ ప్రకారం, నిఫ్టీ 25,200 నుండి 25,600 స్థాయి వైపు పయనించడానికి 24,600 నుండి 24,800 జోన్ పైన స్థిరపడటం ఎంతో ముఖ్యం. అందువల్ల ఇన్వెస్టర్లు స్థిరీకరణను ఉపయోగించుకుని బ్యాంకింగ్, ఫార్మా, ఆటో, మౌలిక సదుపాయాల రంగాలలోని నాణ్యమైన స్టాక్‌లను ఎంచుకోవాలని సూచిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రేపు స్టాక్ మార్కెట్‌కు సెలవు.. ఎందుకంటే..!



దీపావళి-బలిప్రతిపద సందర్భంగా ఈ వారం నిర్వహించిన ప్రత్యేక ముహూరత్ ట్రేడింగ్ సెషన్ తర్వాత భారత స్టాక్ మార్కెట్‌కు ఒక సెలవు ప్రకటించారు. నవంబర్ 10, 2026, మంగళవారం నాడు ఎన్ఎస్ఈ బీఎస్ఈ లలో ట్రేడింగ్ జరగదు. గత వారం మార్కెట్ భారీ లాభాలను నమోదు చేయడంతో సోమవారం నాటి ఇంట్రాడే ట్రేడింగ్‌లో నిఫ్టీ, సెన్సెక్స్‌లలో కొంత లాభాల స్వీకరణ కనిపించింది. గత వారం ఈ సూచీలు దాదాపు 8%-9% వృద్ధిని సాధించాయి. దీపావళి-బలిప్రతిపద సెలవు దినం కారణంగా నవంబర్ 10, మంగళవారం నాడు ఎన్ఎస్ఈ, బీఎస్ఈలలో ట్రేడింగ్ ఉండదు. ఈ రోజున క్యాపిటల్ మార్కెట్, డెరివేటివ్స్ మార్కెట్, ఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీప్ట్స్, డెట్ మార్కెట్ విభాగాల్లో లావాదేవీలు నిలిపివేస్తారు. 2026లో దీపావళి పండుగను నవంబర్ 8, ఆదివారం నాడు జరుపుకున్నారు. ఆదివారం జరిగిన ప్రత్యేక 'ముహూరత్ ట్రేడింగ్' సెషన్‌లో మార్కెట్లు పరిమిత పరిధిలోనే కదలాడాయి. నిఫ్టీ , సెన్సెక్స్‌లు లాభాలతో ప్రారంభమైనప్పటికీ, సెషన్ ముగిసే సమయానికి స్వల్ప నష్టాలను నమోదు చేశాయి. నవంబర్ నెలలో దీపావళి-బలిప్రతిపద సెలవుతో పాటు, మరో రోజు కూడా (వారాంతపు సెలవులకు అదనంగా) స్టాక్ మార్కెట్‌కు సెలవు ఉంటుంది. 'ప్రకాశ్ గుర్పురబ్ - శ్రీ గురు నానక్ దేవ్' జయంతి సందర్భంగా నవంబర్ 24న స్టాక్ మార్కెట్‌కు సెలవు ప్రకటించారు. ఆ రోజున ఈక్విటీలు, కమోడిటీలు, ఇతర విభాగాల్లో ట్రేడింగ్ జరగదు. నవంబర్‌లో ఉన్న ఈ రెండు సెలవులతో పాటు, డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ సందర్భంగా కూడా ఎన్ఎస్ఈ, బీఎస్ఈలు మూసి ఉంటాయి. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. లాభాలతో ముగిసిన షేర్ మార్కెట్.. అయినా ఇన్వెస్టర్లకు బిగ్ అలర్ట్.. సోమవారం నాడు భారత ఈక్విటీ మార్కెట్లు నిలకడను ప్రదర్శించాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 107.25 పాయింట్లు (0.13%) పెరిగి 81,106.65 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఈ నిఫ్టీ 50 58.25 పాయింట్లు (0.23%) పెరిగి 25,044.65 వద్ద ముగిసింది. రూపాయి విలువ పెరగడం, బ్యారెల్‌కు 100 డాలర్ల కంటే తక్కువగా ట్రేడ్ అవుతున్న ముడి చమురు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిరంతర ప్రవాహాలు మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతు ఇచ్చాయి. రంగాల వారీగా పీఎస్‌యూ బ్యాంకులు, ఫార్మా, హెల్త్‌కేర్ ముందంజలో ఉన్నాయి సోమవారం నాటి సెషన్‌లో రంగాల ట్రెండ్‌లు మిశ్రమంగా కొనసాగాయి. నిఫ్టీలోని పీఎస్‌యూ బ్యాంకులు, ఫార్మా, హెల్త్‌కేర్ స్టాక్‌లు బలమైన కొనుగోలు ఆసక్తిని ఆకర్షించగా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెటల్స్, ఎఫ్ఎంసీజీ రంగాలు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఫార్మాస్యూటికల్, హెల్త్‌కేర్ స్టాక్‌లు కూడా విస్తృత మార్కెట్ సెంటిమెంట్‌కు మద్దతునిచ్చాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్స్ సానుకూలంగా కొనసాగాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

రూ.500 నోట్లు రద్దు చేయాలి.. సీఎం చంద్రబాబు డిమాండ్..!



కరెన్సీ నోట్లకు సంబంధించి ఏపీ సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లోనే కాదు.. సమాజంలోనూ అవినీతి పోవాలంటే.. అవినీతి కంట్రోల్ కావాలంటే 500 రూపాయల నోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అవినీతి నిర్మూలనకు పెద్ద నోట్ల రద్దు ఓ మార్గమని ఆయన చెప్పారు..ఇప్పుడు మార్కెట్ లో ఉన్న 500 రూపాయల నోట్లు రద్దు చేసినట్లయితే అవినీతి తగ్గిపోతుందన్నారు సీఎం చంద్రబాబు అభిప్రాయం వ్యక్తం చేశారు. నోట్ల స్థానంలో డిజిటల్ కరెన్సీని ఉత్తమమైన మార్గమని పేర్కన్నారు. ప్రతి ఒక్కరూ డిజిటల్ కరెన్సీని ప్రమోట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద నోట్లు అంటే 100, 200 రూపాయల నోట్లు మాత్రమే ఉండాలని.. అంతకు మించి ఉండాల్సిన అవసరం లేదన్నారు. గతంలో 2 వేలు, వెయ్యి నోట్లను రద్దు చేయాలని డిమాండ్ చేశానని.. అందుకు తగ్గట్టుగానే ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ ప్రభుత్వం 2 వేలు, వెయ్యి నోట్లను రద్దు చేసినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా అదే విధంగా 500 నోట్ల రూపాయలను రద్దు చేసినట్లయితే అవినీతి తగ్గుతుందని చెప్పారు. ప్రజలు అందరూ డిజిటల్ కరెన్సీని వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. అప్పుడే అవినీతి తగ్గుతుందన్నారు. రాబోయే రోజుల్లో అవినీతిపై యుద్ధం చేస్తామని ప్రకటించారు. ఆ దిశగా నోట్ల విషయంలోనూ సంస్కరణలు రావాల్సిన అవసరం ఉందన్నారు. బంగారం ధరలు తగ్గాయని సంబర పడకండి.. ముందుంది ముసళ్ళ పండుగ అంటున్న కామర్జ్‌బ్యాంక్.. కేంద్ర ప్రభుత్వం 2016 నవంబర్ 8న పెద్ద నోట్లను రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అప్పట్లో ఈ నిర్ణయం సంచలనంగా మారింది. ప్రజలు తమ వద్ద ఉన్న పాత రూ.1000, రూ.500 నోట్లను మార్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ క్రమంలోనే రూ.2000 నోట్లు, రూ.200 నోట్లను తీసుకొచ్చారు. కొద్ది సంవత్సరాల తర్వాత రూ.2000 నోట్లను కూడా నిలిపివేశారు. ప్రజల వద్ద ఉన్న రూ.2000 నోట్లను బ్యాంకుల్లో జమ చేయాలని ఆర్బీఐ సూచించింది. ప్రజల వద్ద రూ.2000 నోట్లు దాదాపుగా బ్యాంకుల వద్దకు వెళ్లిపోయాయి. ఇప్పుడు రూ.1000 కొత్త నోట్లు వస్తాయని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. దీనిపై ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం ఇప్పటికే ట్వీట్ చేసింది. కొత్త రూ.1,000 నోటు విడుదలైందంటూ జరుగుతున్న ప్రచారం సరైంది కాదని స్పష్టం చేసింది. తాజాగా చంద్రబాబు వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. రూ.500 నోట్లు కూడా రద్దు చేస్తే బెటరే అని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం లంచాలు తీసుకునే వారు రూ.500 నోట్లు తీసుకుంటారని.. వాటిని రద్దు చేయడం వల్ల అవినీతి తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.




తొలిసారి కాబోయే భార్యతో సాయి దుర్గాతేజ్.. మెగా హీరో పోస్ట్ వైరల్

మెగా కుటుంబంలో పెళ్లి సందడి మొదలైంది. చిరంజీవి మేనల్లుడు, హీరో సాయిదుర్గా తేజ్ కిరణ్ నిశ్చితార్థం ఘనంగా జరిగింది. నవంబరు 5న హైదరాబాద్‌లోని హిల్టన్ హైదరాబాద్ జీనోమ్ వ్యాలీ రిసార్ట్‌లో కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో ఈ వేడుకను నిర్వహించారు. కొణిదెల, అల్లు కుటుంబ సభ్యులు ఈ వేడుకకు హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. మెగాస్టార్ చిరంజీవి, సురేఖ కొణిదెల, రామ్‌చరణ్, అల్లు అర్జున్, స్నేహారెడ్డి, అల్లు బాబీ, నీలా షా, వరుణ్ తేజ్, లావణ్య త్రిపాఠి, వారి కుమారుడు వాయువ్ తేజ్ ఈ వేడుకలో పాల్గొన్నారు. ఎంగేజ్‌మెంట్‌కు సంబంధించిన ఫోటోలను రామ్ చరణ్‌తో పాటు మెగా హీరోలంతా సోషల్ మీడియాలో షేర్ చేయడంతో వీరి పెళ్లి విషయం బయటకు తెలిసింది. అయితే సాయిదుర్గా తేజ్ మాత్రం నిశ్చితార్థం రోజు ఎలాంటి ఫోటోలను షేర్ చేయలేదు. దీంతో ఆయన కాబోయే భార్యను ఎలా పరిచయం చేస్తాడా అనే ఆసక్తి మెగా అభిమానుల్లో నెలకొంది. ఎట్టకేలకు నేడు తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా తెలియజేస్తూ.. 'ఐ లవ్ యూ' అంటూ ఎంగేజ్‌మెంట్‌లో కిరణ్‌తో కలిసి దిగిన ఫోటోని షేర్ చేశాడు. ఇలా సింపుల్ ప్రేమలేఖతో తన ప్రేమ, పెళ్లి విషయాన్ని అధికారికంగా ప్రకటించాడు. కాగా, కిరణ్, సాయిదుర్గా తేజ్ కొన్నాళ్లుగా ప్రేమలో ఉన్నారు. వీరిద్దరి చిన్నప్పటి నుంచి పరిచయం ఉంది. మొదట్లో స్నేహితులుగా ఉన్న వీరిద్దరు..కొన్నాళ్ల తర్వాత ప్రేమలో పడ్డారు. పెద్దల అంగీకారంతో ఇప్పుడు పెళ్లికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.

పెళ్లి డేట్ ఫిక్స్..


ఎంగేజ్‌మెంట్ తర్వాత సాయిదుర్గా తేజ్ పెళ్లి డేట్‌పై సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వచ్చాయి. తాజాగా పెళ్లి డేట్‌ని అధికారికంగా ప్రకటిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు. డిసెంబర్ 10న హైదరాబాద్‌లో వీరి వివాహం జరగనుంది. ఈ వేడుకకి మెగా ఫ్యామిలీతో పాటు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరుకానున్నారు.



ఏడేళ్ల తర్వాత తమిళంలో నటిస్తున్నా.. 'ఓం' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మమ్ముట్టి!


మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి శుక్రవారం జరిగిన 'ఓం' ప్రీ-రిలీజ్ వేడుకలో తనదైన శైలిలో మాట్లాడి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన సినిమా విశేషాలను పంచుకుంటూ సరదాగా, అదే సమయంలో ఆసక్తికరంగా చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'పేరన్బు' చిత్రం తర్వాత సరిగ్గా ఏడేళ్లకు తాను మళ్లీ ఒక తమిళ సినిమా చేస్తున్నానని మమ్ముట్టి తెలిపారు. ఆ సినిమా తర్వాత మరిన్ని మంచి తమిళ ప్రాజెక్ట్‌లు చేయాలని చాలా మందిని అడిగానని, కానీ ఎవరూ తనను పట్టించుకోలేదంటూ ఆయన చమత్కరించారు. అయితే, ఈ 'ఓం' సినిమా మాత్రం తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకంగా, గుర్తుండిపోయేలా నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక తన సినీ ప్రయాణాన్ని గుర్తు చేసుకుంటూ.. సూపర్‌స్టార్ రజనీకాంత్, ధనుష్ వంటి దిగ్గజ నటులతో కలిసి పనిచేసిన అనుభవాన్ని పంచుకున్నారు. "ఇప్పుడు నా పక్కనే ధనుష్ కొడుకు ఉన్నాడు, వాడు ఎప్పుడు సినిమాల్లోకి వచ్చి నటిస్తాడో నాకైతే తెలియదు" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు సభలో నవ్వులు పూయించాయి. ఈ చిత్ర కథాంశం గురించి మాట్లాడుతూ.. ఇందులో ఎన్నో వైవిధ్యమైన భావోద్వేగాలు ఉన్నాయని తెలిపారు. సామాన్య ప్రజల జీవితాలతో ముడిపడిన కొండ ప్రాంతపు నేపథ్యం, సాయిపల్లవి పాత్ర, ధనుష్ పాత్ర.. ఇలా ఎన్నో కథలు ఈ చిత్రంలో ఉన్నాయని, అయితే సినిమా కథను మాత్రం తాను ఇప్పుడే పూర్తిగా రివీల్ చేయబోనని స్పష్టం చేశారు. షూటింగ్ అనుభవాలను వివరిస్తూ.. ఈ సినిమా షూటింగ్ కేవలం 45 రోజుల్లో పూర్తవుతుందని మొదట్లో తనకు చెప్పారని, కానీ అది కాస్తా ఆరు నెలలకు పైగా సాగిందని చెప్పారు. ఇందులో స్మగ్లర్ నేపథ్యంలో సాగే ఘట్టాలు ఉండటంతో చాలా వరకు రాత్రిపూటే షూటింగ్ చేయాల్సి వచ్చిందని సరదాగా గుర్తుచేసుకున్నారు. తన ప్రసంగం ఎప్పుడూ సరదాగా నవ్వులు పంచేలా ఉంటుందని, కానీ ఈ సినిమా మాత్రం అందుకు పూర్తిగా భిన్నంగా ఎంతో సీరియస్‌గా ఉంటుందని మమ్ముట్టి తెలిపారు.

2026లోనూ నో రిలీజ్.. మరి ఇంకెప్పుడు?



తెలుగులో చాలామంది హీరోలున్నారు. వీళ్లలో స్టార్ హీరోలని పక్కనబెడితే కొందరు మిడ్ రేంజ్ హీరోలకు ప్రేక్షకుల్లో మంచి ఆదరణే ఉంది. కానీ అందుకు తగ్గట్లు వాళ్లు సినిమాలు తీయట్లేదు. తీసినా సరే అవి థియేటర్లలో రిలీజ్ కావట్లేదు. అలాంటి ఓ చిత్రమే 'స్వయంభు'. నిఖిల్ హీరో. ఇంతకీ ఈ మూవీ ఏమైంది? రిలీజ్ చేస్తారా చేయరా? స్వామి రారా, కార్తికేయ, ఎక్కడికిపోతావు చిన్నవాడ సినిమాలతో హిట్స్ కొట్టిన నిఖిల్.. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే 'స్వయంభు' అనే పాన్ ఇండియా సినిమాని మూడునాలుగేళ్ల క్రితం ప్రకటించాడు. 2023 ఆగస్టులోనే దీని షూటింగ్ మొదలైంది. ఇప్పటికి మూడేళ్లు గడిచిపోయాయి గానీ సదరు చిత్రం రిలీజ్ జాడలేకుండా పోయింది. ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో తెలియని పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలో శివరాత్రికే 'స్వయంభు' రిలీజ్ చేసేస్తామని ప్రమోషన్లతో టీమ్ హడావుడి చేశారు. టీవీ షోల్లో పాల్గొని, పలు ఇంటర్వ్యూలు ఇచ్చారు. కానీ వాయిదా పడింది. వేసవికి వచ్చేస్తామని అన్నారు కానీ అదీ జరగలేదు. తర్వాత నుంచి టీమ్ సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు నవంబరు నెల. మరో 50 రోజుల్లో 2026 పూర్తవుతుంది. ప్రాక్టికల్‌గా చూస్తే ఈ ఏడాదిలో రిలీజ్ అసాధ్యం. పోనీ వచ్చే ఏడాది వద్దామనుకుంటే సంక్రాంతి సీజన్ ఇప్పటికే ఫుల్ అయిపోయింది. ఫిబ్రవరి, మార్చి, ఆపై వేసవి బెర్తులు నిండిపోతున్నాయి. మరి 'స్వయంభు' ఎప్పుడొస్తుందో ఏంటో?

'కార్తికేయ 2' హిట్ కాకముందు వరకు నిఖిల్ చేసిన సినిమాలు తెలుగులోనే రిలీజ్ అయ్యేవి. ఎప్పుడైతే ఈ పాన్ ఇండియా గోలలో పడ్డాడో అప్పటినుంచి రెగ్యులర్‌గా కనిపించకుండాపోయాడు. సాధారణ ప్రేక్షకులు చాలామంది ఇతడిని మర్చిపోయారు! 'స్వయంభు' కాకుండా రామ్ చరణ్ నిర్మాతగా 'ద ఇండియన్ హౌస్' అని ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. అది ఉందో లేదో? 'స్వయంభు' రిలీజ్‌తో పాటు తన సినిమాలపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం నిఖిల్‌కి ఎంతైనా ఉంది!



ఈ ఏడాది హ్యాట్రిక్ హిట్స్.. 'సీన్' కలెక్షన్ ఎంత?

ఈ ఏడాది సూర్య నామసంవత్సరంగా సాగుతుంది. ఎందుకంటే వేసవిలో ఓ సినిమాతో, వర్షాకాలంలో మరో మూవీతో.. ఇప్పుడు చలికాలంలో మరో చిత్రంతో వచ్చి వరసగా హిట్స్ కొట్టాడు. మరి లేటెస్ట్‌గా వచ్చిన 'సీన్'కి ప్రేక్షకుల నుంచి ఎలాంటి రెస్పాన్స్ వస్తోంది? తొలిరోజు కలెక్షన్ ఎన్ని కోట్లు వచ్చాయ్? 'ఆవేశం' లాంటి క్రేజీ మూవీ తీసిన దర్శకుడు జీతూ మాధవన్.. హీరో సూర్యతో కలిసి చేసిన తమిళ మూవీ 'సీన్'. నజ్రియా హీరోయిన్ కాగా నస్లేన్ విలన్‌గా చేశాడు. ప్రమోషనల్ కంటెంట్‌తోనే బజ్ వచ్చేలా చేశారు. సినిమా కూడా అందుకు తగ్గట్లే అదిరిపోయింది. అటు తమిళం, ఇటు తెలుగు నుంచి పాజిటివ్ టాక్ వచ్చింది. కామెడీ క్రైమ్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ చిత్రం చాలామందిని అలరిస్తోంది. ఇకపోతే తొలిరోజు ఈ సినిమాకు రూ.19.15 కోట్ల నెట్ కలెక్షన్స్ వచ్చినట్లు తెలుస్తోంది. తమిళం నుంచి రూ.16.15 కోట్లు రాగా తెలుగు నుంచి రూ.3 కోట్ల మొత్తం రాబట్టినట్లు సమాచారం. ప్రస్తుతానికి టాక్ బాగుంది. దీపావళి సెలవులు కూడా కలిసొచ్చాయి కాబట్టి వీకెండ్ అయ్యేసరికి వసూళ్లు పెరిగే అవకాశముంది.

'సీన్' విషయానికొస్తే.. క్రైమ్ బ్రాంచ్‌లో డీఎస్పీగా పనిచేసే ప్రేమ్ రాజ్ (సూర్య) తన తెలివి తేటలతో క్లిష్టమైన కేసులను ఈజీగా సాల్వ్ చేస్తుంటాడు. సీరియల్ కిల్లర్ విక్టర్ (టోవినో థామస్)ను అరెస్ట్ చేసిన తర్వాత తన ఉద్యోగానికి రాజీనామా చేయాలని నిర్ణయించుకుంటాడు. అది పెండింగ్‌లో ఉండగానే నగరంలో వరుస హత్యలు జరుగుతుంటాయి. అవన్నీ సీరియల్ కిల్లర్ విక్టర్ చేసిన మర్డర్స్ మాదిరే ఉంటాయి. విక్టర్ జైల్లో ఉంటే బయట ఆ హత్యలు ఎవరు చేస్తున్నారనేది మిస్టరీగా మారుతుంది. అదే సమయంలో ప్రేమ్ సంబంధించిన ఓ సంచలన నిజం క్రైమ్ బ్రాంచ్ చీఫ్ స్టీఫెన్‌కి తెలుస్తుంది. దీంతో విక్టర్‌ని ఉద్యోగం నుంచి తప్పిస్తాడు. అయినప్పటికీ సీరియల్ కిల్లర్ కేసుని ప్రేమ్ సవాల్‌గా తీసుకుంటాడు. మాయ(నజ్రియా) సాయంతో ఈ కేసులను విచారిస్తుంటాడు. అసలు ఆ హత్యలు చేస్తున్నదెవరు? ప్రేమ్ ఆ సీరియల్ కిల్లర్‌ని ఎలా పట్టుకున్నాడు? పై అధికారుల దగ్గర ప్రేమ్ దాచిన నిజం ఏంటి? ప్రేమ్‌కు ఉన్న సమస్య ఏంటి? ఈ కేసు విచారణలో ప్రేమ్‌కి మాయ ఎలాంటి సహాయం చేసింది? ఈ కథలో ఈశ్వరన్ (నస్లేన్) పాత్ర ఏంటి అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040